# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ — జనశ్రేయస్సే మా బాధ్యత



**విలేకరులు కావలెను**

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 291, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -21 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


### అంతుచిక్కని మహమ్మారితో మరో ఇద్దరు మృతి..

## ఏపీలో వేగంగా వ్యాపిస్తున్న వ్యాధి



పూణె, ఫిబ్రవరి 20: గుల్లెయిన్-బారే సింద్రోమ్ దేశ వ్యాప్తంగా జనాలను కలవర పెడుతుంది. మహారాష్ట్రలో వెలుగు చూసిన ఈ వ్యాధి కేసులు ఇప్పుడు దేశ వ్యాప్తంగా వెలుగు చూస్తున్నాయి. తాజాగా పూణే ఆసుపత్రుల్లో ఈ వ్యాధితో చికిత్స పొందుతున్న మరో ఇద్దరు రోగులు మరణించడం తీవ్ర కలకలం రేపుతుంది. దీంతో గుల్లెయిన్-బారే సింద్రోమ్ కారణంగా మరణించిన వారి సంఖ్య 11కి చేరిందని అధికారులు తెలిపారు. తాజాగా ఈ వ్యాధితో మరణించిన ఇద్దరు మిగతా..2లో

### భారత ఎన్నికల్లో అమెరికా జోక్యం?

## 21 మిలియన్ డాలర్ల ఫండ్..!



న్యూఢిల్లీ : భారత దేశంలో జరిగే ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యం పెంచేందుకు అమెరికా ఎందుకు 21 మిలియన్ డాలర్ల సాయం చేయాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశ్నించారు. తాజాగా ఇండియాకు ఫండ్ టూ బూస్ట్ ఓటర్ టర్న్ అవుట్‌ను ఇటీవలె డోజ్ రద్దు చేసింది. అంటే ఇండియాలో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు, వారిని ఓటింగ్‌లో పాల్గొనేలా చేసేందు కోసం అమెరికా 21 మిలియన్ డాలర్ల ఫండ్ ఇస్తుందని, ఇది అమెరికాకు అనవసరపు ఖర్చు, దీన్ని రద్దు చేయాలంటూ మిగతా..2లో

### ఇక ఏడాదికి 2 సార్లు 10, 12 తరగతుల పరీక్షలు.. ముహూర్తం ఫిక్స్!



హైదరాబాద్, ఫిబ్రవరి 20: విద్యార్థులకు సెంట్రల్ బోర్ట్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) గుడ్‌న్యూస్ చెప్పింది. ఇకపై ఏడాదికి రెండు సార్లు బోర్డు పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పించనుంది. అన్నీ కుదిరితే 2026 నుంచే ఈ విధానం కార్యరూపం దాల్చనున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధ్యక్షతన స్కూల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీ, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్), నవోదయ విద్యాలయ సమితి (ఎన్వీఎస్) ఉన్నతాధికారులతో మంగళవారం సమావేశం జరిగింది. దీనికి సంబంధించిన ముసాయిదాను ఏర్పాటుచేయగా.. మిగతా..2లో

### మిర్చి ధర పతనంపై కేంద్రంతో మాట్లాడా...

# ఆందోళన వద్దు...

**మిర్చి ధర పతనంపై కేంద్రమంత్రితో మాట్లాడినట్లు వెల్లడి**

- రైతులను ఆదుకుంటామన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
- అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతోనే మిర్చి ధర పతనమైందన్న చంద్రబాబు
- పోలవరం పురోగతి, కేంద్రసాయంపై జలశక్తి మంత్రితో చర్చించినట్లు వెల్లడి
- పోలవరం నీళ్లు బనకచర్లకు తీసుకెళ్లేందుకు కేంద్ర సాయం కోరామన్న ముఖ్యమంత్రి
- వృధాగా సముద్రంలోకి పోయే నీటినే ఏపీ ఉపయోగించుకుంటోందని స్పష్టీకరణ
- ఢిల్లీలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుత



అమరావతి: మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ధరలు తగ్గడంపై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ధరలు భారీగా పడిపోయాయన్నారు. గతంలో అంతర్జాతీయ మార్కెట్ బాగుండటంతో రైతులకు మంచి ధర వచ్చిందన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతో ధరలు పడిపోయాయని, మిర్చి రైతుల సమస్యలను కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లానని ఆయన అన్నారు. కేంద్రమంత్రి పర్యటనలో ఉన్నందున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల సమస్యలను వివరించినట్లు తెలిపారు. శుక్రవారం అధికారులతో కేంద్రమంత్రి సమీక్ష నిర్వహిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మిర్చి ధర పతనంపై సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు.

**రైతులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరాం**

ఈ యేడాది 12 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి సేకరించాల్సి ఉందని ఆయన అన్నారు. ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి మార్కెట్‌కు వచ్చిందని ముఖ్యమంత్రి తెలిపారు. దాదాపు 5 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది రాష్ట్రంలో మిర్చి సాగైందని, ఎప్పుడూ లేనంతగా రేట్లు పడిపోయాయని ఆయన అన్నారు. ఏ పరిస్థితిలోనూ రైతులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరామని ముఖ్యమంత్రి తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద 25 శాతం మాత్రమే ఇస్తారని, సాగు ఖర్చులను లెక్కలు వేసి ధరలు నిర్ణయించాలని అన్నారు. అవన్నీ సరిచేయాలని కేంద్రమంత్రిని కోరామని అన్నారు. దీనిపై శుక్రవారం సమావేశమై చర్చించిన తర్వాత స్పష్టత ఇస్తామని కేంద్రమంత్రి చెప్పారని ముఖ్యమంత్రి తెలిపారు. ఏ విధంగానైనా రైతులను ఆదుకోవడమే ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. మిగతా..2లో

### ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణం



- ఆమె చేత ప్రమాణం చేయించిన లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా
- మంత్రులుగా పర్వేశ్ శర్మ, సాహిబ్ సింగ్, అశీశ్ సూద్, మంజీందర్ సింగ్ తదితరులు ప్రమాణం
- ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్

## గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణ రచ్చ..

# కేంద్రప్రభుత్వం వర్సెస్ రాష్ట్రప్రభుత్వం!

**రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం తాము ఇచ్చే భూములకు ప్రభుత్వం ఇస్తామని చెప్పిన పరిహారం సరిపోదని పెద్ద ఎత్తున ఆందోళనలు**

- హైవే భూసేకరణ పరిహారం విషయంలో జరుగుతున్న రచ్చ అంతా ఇంతా కాదు
- రాష్ట్ర ప్రభుత్వం తక్కువ పరిహారం నిర్ణయించటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు
- రాష్ట్ర ప్రభుత్వం , రాష్ట్రమే రైతులకు అన్యాయం చేస్తుందని కేంద్రం చెప్పున్న పరిస్థితి ఉంది
- భూసేకరణ కోసం కలెక్టర్లతో కమిటీ వేసి ప్రాంతాలవారీగా వాస్తవ ధరలు నిర్ణయించాలి
- ఈ క్రమంలో రాష్ట్రంలోని రేవంత్ సర్కార్ తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు



హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణపైన రచ్చ కొనసాగుతుంది. రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం తాము ఇచ్చే భూములకు ప్రభుత్వం ఇస్తామని చెప్పిన పరిహారం సరిపోదని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో నింద కేంద్రం పైన వేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, మిగతా..2లో

### ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ప్రమాణస్వీకారానికి హాజరైన ఏపీ సీఎం, డిప్యూటీ సీఎం



- ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణం
- ఆమెతో పాటు పలువురు మంత్రులుగా ప్రమాణం
- ఈ ప్రమాణస్వీకారానికి హాజరైన చంద్రబాబు, పవన్ ను అప్యాయంగా పలకరించిన మోదీ

### హైడ్రా విధుల్లో డీఆర్ఎఫ్ పాత్ర చాలా కీలకం: హైడ్రా కమిషనర్ రంగనాథ్



- ఔట్ సోర్సింగ్ విధానంలో 357 మందిని తీసుకున్న హైడ్రా
- అంబర్‌పేట పోలీసు శిక్షణ మైదానంలో వారం రోజుల పాటు శిక్షణ
- ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు స్పందించాలన్న రంగనాథ్

### అందుకే చంద్రబాబు నీళ్లను తరలించుకుపోతున్నారు: హరీశ్ రావు



- రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదు కాబట్టే కృష్ణా జలాలు తరలించుకుపోతున్నారని విమర్శ
- కేంద్రమంత్రులుగా కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి నీళ్లు తెస్తారా? లేదా? అని ప్రశ్న
- బీఆర్ఎస్ అధికారంలో లేకపోవడం వల్లే నీటిని తరలించే పరిస్థితి ఏర్పడిందన్న హరీశ్ రావు

# జగన్ వర్సెస్ పవన్ - సైలెంట్ ఆపరేషన్, కొత్త టర్న్..!!

- జగన్ కూటమి ప్రభుత్వం లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేస్తున్నారు.
- జగన్ పూర్తిగా పవన్ పేరును తీసుకురాకుండా కేవలం ముఖ్యమంత్రి పైనే రాజకీయం గా గురి
- సీఎం చంద్రబాబు లక్ష్యంగా మాజీ సీఎం జగన్ విమర్శలు
- దత్తపుత్రుడు అని విమర్శించిన జగన్.. ఇప్పుడు ఎక్కడా పవన్ ప్రస్తావన చేయటం లేదు
- ఇదే సమయంలో పవన్ మౌనం ఆసక్తి కరంగా మారుతోంది



అమరావతి : ఏపీ రాజకీయం కొత్త మలుపులు తీసుదకుంటోంది. కూటమి వర్సస్ వైసీపీ పొలిటికల్ వార్ రోజు రోజు కీ ముదురుతోంది. జగన్ కూటమి ప్రభుత్వం లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు పైనే జగన్ ఆరోపణలు కొనసాగిస్తున్నారు. ఎన్నికల వరకు చంద్రబాబుతో పాటుగా మిగతా..2లో

### ఐదేళ్లు దోచుకున్నారు..



విజయవాడ: వైసీపీ నేత బొత్స సత్యనారాయణపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లు ఖాళీగా ఉన్నది ఎవరో, రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా తిన్నది ఎవరో రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు అని విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వైసీపీపై వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. బొత్స సత్యనారాయణ మాటలు వింటుంటే దెయ్యాలు వేదాలు వర్ణించినట్లుందని ఆక్షేపించారు. నమ్మి అధికారం ఇస్తే ఖాళీగా ఉన్నదెవరో తెలుసునని విమర్శించారు. ఐదేళ్లలో ఎలాంటి పని చేయకుండా రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా దోచుకుతిన్నారని ఆరోపించారు. ఐదేళ్లు కుంభకర్ణుడి లెక్క నిద్ర పోయారని ఎద్దేవా చేశారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
శుక్రవారం - 21 - ఫిబ్రవరి - 2025

అంతుచిక్కని మహమ్మారితో మరో ఇద్దరు మృతి..

# ఏపీలో వేగంగా వ్యాపిస్తున్న వ్యాధి

మొదటి పేజి తరువాయి

వ్యక్తుల్లో ఒకరు 27 ఏళ్ల మహిళ, మరొకరు 37 ఏళ్ల వ్యక్తి ఉన్నారు. జీబీఎస్ వ్యాధితో బాధపడుతున్న మహిళ మంగళవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా, పూణే జిల్లాలోని దౌండ్‌కు చెందిన వ్యక్తి సోమవారం ప్రభుత్వ ససూన్ జనరల్ ఆసుపత్రిలో మరణించాడు. మరణించిన మహిళ జీబీఎస్ వ్యాధి వ్యాప్తికి కేంద్రంగా ఉన్న నాందేడ్‌గావ్ ప్రాంతానికి చెందిన నివాసి. ఆమె జనవరి 15న తీవ్ర విరేచనాలు సమస్యతో ఆస్పత్రిలో చేరింది. కానీ ఎటువంటి మందులు వినియోగించకుండానే ఆమె కోలుకుంది. ఆ తర్వాత జనవరి 22న ఆమె కాళ్ళ కింది భాగంలో చచ్చుబడినట్టు అయింది. దీంతో ఆమెను జీబీఎస్ చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో జనవరి 25న ఆమెను మరొక ఆసుపత్రికి తరలించారు. అక్కడ లైఫ్ సపోర్ట్ పరికరాలు అమర్చి చికిత్స చేయడం ప్రారంభించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ ఫిబ్రవరి 18న మరణించిందని అధికారులు తెలిపారు. జనవరి 10న ఇదే వ్యాధితో మరో వ్యక్తి సాసూన్ జనరల్ ఆసుపత్రిలో చేరాడు. తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బంది తలెత్తడంతో సోమవారం అతను మరణించారు. దీంతో బుధవారం నాటికి మొత్తం జీబీఎస్ కేసుల సంఖ్య 211కు చేరింది. అయితే కొత్త కేసులు నమోదు కాకపోవడం విశేషం. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో గుల్లెయిన్ బారే సింద్రోమ్ తో మరో మహిళ బుధవారం మరణించింది. దీంతో రాష్ట్రంలో జీబీఎస్ కారణంగా మరణించిన వారి సంఖ్య 5కు చేరింది. ఫిబ్రవరి 2న జీబీఎస్ లక్షణాలతో గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేరిన షేక్ గౌహర్ జాన్ బుధవారం మరణించారు. అంతకుముందు నలుగురు మరణించిన సంగతి తెలిసిందే. వారిలో విజయనగరం జిల్లాకు చెందిన రేణుకా మొహంతి (63), ఎన్టీఆర్ జిల్లాకు చెందిన సునీత (35), ప్రకాశం జిల్లాకు చెందిన కమలమ్మ ఉన్నారు. ఆరోగ్య సంక్షేమ శాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ ప్రకారం.. రాష్ట్రంలో 18 జీబీఎస్ కేసులు ఉన్నాయి. గత 40-50 రోజుల్లో మొత్తం 45 కేసులు నమోదయ్యాయి.

భారత ఎన్నికల్లో అమెరికా జోక్యం?

# 21 మిలియన్ డాలర్ల ఫండ్..!

మొదటి పేజి తరువాయి

అమెరికా డోజ్ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషీయన్సీ) విభాగం సూచించింది. ఈ డోజ్ ఎలన్ మస్క్ ఆధ్వర్యంలో నడుస్తున్న విషయం తెలిసిందే. అయితే.. డోజ్ సూచనను ప్రెసిడెంట్ ట్రంప్ సమర్థించారు. అసలు అమెరికా ఎందుకు భారత దేశంలో ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొనేలా అవగాహన కల్పించేందుకు నిధులు ఇవ్వాలి? అమెరికాలో ఎంత మంది ఓటర్లు ఓటింగ్ వేస్తున్నారు? అంటూ ప్రశ్నించారు. భారతదేశం దగ్గర కూడా బాగానే డబ్బులున్నాయి. ప్రపంచంలోనే అత్యధికంగా పన్నులు విధించే దేశాల్లో ఇండియా ఒకటి, అలాగే ఆ దేశం సుంకాలు కూడా అధికంగానే విధిస్తూ ఉంటుంది. అలాంటప్పుడు అమెరికా ఎందుకు వాళ్లకు నిధులు ఇవ్వాలి. భారత ఎన్నికల్లో జోక్యం చేసుకోవడానికా? లేక అక్కడ మరెవరినో గెలిపించేందుకు ప్రయత్నాలు చేశారా అంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌ను పరోక్షంగా ఉద్దేశిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత ప్రజలు, ప్రధాని మోదీ అంటే తనకు గౌరవం ఉందని, అయినా కూడా ఈ ఓటర్ బూస్టింగ్ ఫండ్స్‌ను రద్దు చేస్తామంటూ ట్రంప్ ప్రకటించారు. అయితే ఇక్కడ విచిత్రకరమైన విషయం ఏంటంటే.. 2024 లోక్ సభ ఎన్నికల్లో భారత్ ఏకంగా 1.35 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు నివేదికలు ఉన్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల కంటే కూడా ఎక్కువ. అ లక్షా 35 వేల కోట్ల రుపాయాల్లో ఎన్నికల నిర్వహణ కోసం(పోలింగ్ సామాగ్రి, సిబ్బంది జీతాలు, సెక్యూరిటీ, ఓట్ వేయాలని ఓటర్లకు కల్పించే అవగాహన కార్యక్రమాలు) ఎన్నికల కమీషన్ పెట్టే ఖర్చు, పోటీలో ఉన్న అభ్యర్థులు పెట్టే ఖర్చు మొత్తం కలిపి ఉంటుంది. ఇంత భారీగా ఖర్చు పెట్టే ఇండియాకు ఈ 21 మిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో 182 కోట్లు ఏ మూలన సరిపోతాయంటూ కొంతమంది ప్రశ్నిస్తున్నారు. లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టే దేశంలో 182 కోట్లతో ఫలితాలను తారుమారు చేసే అవకాశం ఉందా అని కూడా ప్రశ్నిస్తున్నారు. అయితే దీనిపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి అజిత్ మాలవీయ స్పందిస్తూ.. “ఓటర్ల సంఖ్య పెంచేందుకు 21 మిలియన్ డాలర్లా? ఇది భారత ఎన్నికల్లో జోక్యం చేసుకోవడమే అవుతుంది. దీని వల్ల ఎవరు లాభపడ్డారు? కచ్చితంగా రూలింగ్ పార్టీ అయితే కాదు” అని పేర్కొన్నారు. కాగా, అసలు ఈ “ఫండ్ టూ బూస్ట్ ఓటర్ టర్న్” అంటే ఇండియా ఎన్నికల్లో ఓటర్ల భాగస్వామ్యం పెంచేందుకు అమెరికా ఎప్పటి నుంచి డబ్బులు ఇవ్వడం ప్రారంభించింది? ఇప్పటి వరకు ఎన్నిసార్లు ఇచ్చిది? అనే ప్రశ్నలకు మాత్రం సమాధానం లేదు.

## ఇక ఏడాదికి 2 సార్లు

## 10, 12 తరగతుల పరీక్షలు.. ముహూర్తం ఫిక్స్!

మొదటి పేజి తరువాయి

వచ్చే సోమవారం నుంచి దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించనున్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇది అమలులోకి వస్తే విద్యార్థులకు పరీక్షల స్ట్రెస్ ఇక ఉండదనే చెప్పాలి. అంతేకాదు వారి స్కోర్ మరింత పెంచుకోవడానికి కూడా అవకాశం ఉంటుంది. అంతేకాకుండా 2026-27 విద్యా సంవత్సరం నుంచి గ్లోబల్ కరిక్యులమ్ కూడా అందుబాటులోకి తీసుకురావలని సీబీఎస్సీ బోర్డు యోచిస్తుంది. అంటే ప్రపంచవ్యాప్తంగా అన్ని సీబీఎస్సీ అనుబంధ స్కూళ్లలో ఒకే విధమైన సిలబస్ ఉంటుందన్నమాట. ఏడాదికి రెండుసార్లు నిర్వహించే బోర్డు పరీక్షల్లో.. విద్యార్థులు ఏ పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధిస్తే, వాటినే పరిగణనలోకి తీసుకొంటారు. ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలు నిర్వహించినా.. విద్యార్థులు రెండుసార్లూ పరీక్షలకు హాజరవ్వడం తప్పనిసరికాదు. జేఈఈ మాదిరిగా 10, 12 తరగతుల విద్యార్థులు కూడా బోర్డు పరీక్షలకు రెండుసార్లు హాజరవ్వొచ్చు. ఇది పూర్తిగా విద్యార్థుల ఛాయిస్. అలాగే ఇలా ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షల నిర్వహించడం వల్ల విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుందని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. సీబీఎస్ఈ పది, పన్నెండో తరగతి పరీక్షలను ప్రస్తుతం ఫిబ్రవరి-మార్చిలో నిర్వహించి మేలో ఫలితాలు వెల్లడిస్తున్నారు. ఫెయిలైన విద్యార్థులకు జూలైలో సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లోనే ఏదైనా ఒక సబ్జెక్ట్‌లో తమ మార్కులను మెరుగుపర్చుకోవడానికి పాసైన విద్యార్థులకూ అవకాశం కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ విధానం అమలులో ఉంది. అయితే తాజా విధానం అమల్లోకి వస్తే రెండు బోర్డు పరీక్షల మధ్య నిర్ణీత కాల వ్యవధి ఉంటుంది. అండర్ గ్రాడ్యుయేషన్ (యూజీ) ప్రవేశాలపై దీని ప్రభావం ఏ మాత్రం పడకుండా నూతన విద్యా క్యాలెండర్‌ను రూపొందించే అవకాశం ఉంది. దీంతో విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమవడానికి తగిన సమయం లభిస్తుంది. ఏడాదికి 2 సార్లు బోర్డు పరీక్షలు నిర్వహించే విధానం 2026 నుంచి అమలు చేసేందుకు కేంద్రం ముమ్మర ఏర్పాట్లు చేస్తుంది.

# ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణం

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. ఆమె చేత లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణం చేయించారు. అలాగే మంత్రులుగా పర్వేశ్ శర్మ, సాహిబ్ సింగ్, అశీశ్ సూద్, మంజీందర్ సింగ్, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ సింగ్ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు.

## హైడ్రా విధుల్లో డీఆర్‌ఎఫ్ పాత్ర

## చాలా కీలకం: హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో హైడ్రా నిర్వహిస్తున్న విధుల్లో డీఆర్‌ఎఫ్ బృందాల పాత్ర కీలకమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. డీఆర్‌ఎఫ్‌లోకి అవుట్ సోర్సింగ్ విధానంలో కొత్తగా నియమితులైన 357 మంది సిబ్బంది శిక్షణ ప్రారంభోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాలు, ప్రజల అంచనాలకు అనుగుణంగా హైడ్రా పనిచేస్తోందని ఆయన తెలిపారు. డీఆర్‌ఎఫ్‌లోకి అవుట్ సోర్సింగ్ విధానంలో నియమితులైన సిబ్బందికి హైదరాబాద్‌లోని అంబర్‌పేట పోలీసు శిక్షణ మైదానంలో వారం రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల ప్రాణాలతో పాటు ఆస్తి నష్టాన్ని తగ్గించడంలో డీఆర్‌ఎఫ్ పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం హైడ్రా విధులు కూడా అదనంగా చేరాయని తెలిపారు. హైడ్రాపై ఉన్న నమ్మకంతో ప్రభుత్వ పలు బాధ్యతలు అప్పగిస్తోందని, వాటిని సక్రమంగా నెరవేర్చాలని ఆయన సూచించారు. ఇటీవల ఇసుక అక్రమ రవాణాను నియంత్రించే బాధ్యతను కూడా హైడ్రాకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ బాధ్యతలను సిబ్బంది ఎంతో శ్రద్ధగా, బాధ్యతతో నిర్వర్తించాలని ఆయన అన్నారు. పోలీసు పరీక్షలో కొద్ది మార్కుల తేడాతో ఉద్యోగం పొందలేని వారిని అవుట్ సోర్సింగ్ విధానంలో తీసుకున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# మిర్చి ధర పతనంపై కేంద్రంతో మాట్లాడా... ఆందోళన వద్దు...

మొదటి పేజి తరువాయి




శనివారం వ్యాపారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులతో మాట్లాడి ధరల పతనానికి కారణాలు తెలుసుకుంటామని ఆయన చెప్పారు. ఇప్పటికే కేంద్రానికి మూడు సార్లు లేఖలు రాశామని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా అధికారులు వచ్చి కేంద్ర అధికారులతో మాట్లాడారని అన్నారు. మిర్చి రైతులను ఆదుకోవాలని కోరడానికి ఢిల్లీకి వచ్చామని, రైతులు నష్టపోకుండా ఏం చేయాలో అది చేస్తామన్నారు.

రైతులను పట్టించుకోని వారు మాట్లాడుతున్నారు

పంటలకు సంబంధించి ధరలు ఒక్కోసారి తగ్గుతాయని, ఒక్కోసారి పెరుగుతాయని ముఖ్యమంత్రి తెలిపారు. రైతులకు గతంలో ఏమీ చేయలేని వారు ఇప్పుడొచ్చి మాట్లాడుతున్నారని విమర్శించారు. 2019కి ముందు ధరలు తగ్గితే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.138 కోట్లు విడుదల చేసి మిర్చి రైతులను ఆదుకున్నామని ఆయన తెలిపారు. మళ్లీ డబ్బులివ్వబోయేది ఎన్డీయేనే అన్నారు. బాధ్యత లేకుండా మిర్చి యార్డులోకి వెళ్లారని అన్నారు. ఎన్నికల కోడ్ అన్ని రాజకీయ పార్టీలకు వర్తిస్తుందని ఆయన గుర్తు చేశారు. అక్రమాలు చేసే వారికి రక్షణ ఇవ్వాలా? అని ప్రశ్నించారు.

జల్ జీవన్, పోలవరంపై చర్చ

జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిసి జల్ జీవన్ మిషన్, పోలవరంపై చర్చించినట్లు చెప్పారు. పోలవరం పనులు సజావుగా సాగుతున్నాయని, 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చంద్రబాబు అన్నారు. నదుల అనుసంధానంపైనా చర్చించామన్నారు. సముద్రంలోకి వృథాగా వెళ్లే నీరు ఉపయోగించుకుంటే రాష్ట్రంలో కరువు లేకుండా ఉంటుందని అన్నారు. పోలవరం నుంచి బనకచర్ల నీళ్లు తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం కోరామని, దీనిపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రతినిధులు కూడా రాష్ట్రానికి వస్తారని చెప్పారు. జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కుళాయి నీటిని అందించాలన్నది తమ లక్ష్యమని ఆయన అన్నారు. కానీ గత ప్రభుత్వం ఈ పథకాన్ని ఒక్క శాతం కూడా ఉపయోగించుకోలేదని విమర్శించారు. రాష్ట్రానికి రూ. 27 వేల కోట్లను కేంద్రం మంజూరు చేసిందని అన్నారు. పైపులైన్ల ద్వారా కాకుండా బోరు బావుల ద్వారా ఇస్తామని చెప్పారు. కేంద్రం ఇచ్చిన రూ.50 వేల కోట్ల నిధులను ఉత్తరప్రదేశ్ ఖర్చు చేసిందని, గుజరాత్‌లో ఇంటింటికీ కుళాయి ద్వారా నీళ్లు నిరంతరం ఇస్తున్నారని వెల్లడించారు. కేంద్రం ఈ పథకాన్ని మళ్లీ నిబంధనలు మార్చి 2028కి పనులు పూర్తి చేయాలని సమయం పెంచిందని అన్నారు. దీని ప్రకారం గతంలో కేటాయించిన రూ.27 వేల కోట్లు మాత్రమే వస్తాయని, రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కుళాయి ద్వారా నీరివ్వాలంటే అదనంగా రూ.54 వేల కోట్లు అవసరమని ఆయన అన్నారు. దీనిపై కూడా కేంద్రంతో మళ్లీ సంప్రదిస్తామని అన్నారు. ప్రస్తుతం రూ.27 వేల కోట్లకు డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రాన్ని నిధులు కోరుతామని తెలిపారు.

తప్పుడు విధానాలతో ప్రజలకు నష్టం

గత ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాల వల్ల ప్రజలు ఏ విధంగా నష్టపోతారో ఈ జల్ జీవన్ మిషన్ ఒక ఉదాహరణ అని చంద్రబాబు అన్నారు. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను ఐదేళ్ల పాటు నిర్వీర్యం చేశారని గత ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. వాటిల్లో కొన్ని పథకాలకు మేము వచ్చాక మ్యాచింగ్ గ్రాంట్ కేటాయించి నిధులు ఖర్చు చేసి యూసీలు ఇచ్చామని అన్నారు. కేంద్రం ఇచ్చే పథకాలు ఉపయోగించుకుంటే రాష్ట్రానికి ఎంతో మంచి జరుగుతుందని, కానీ గత ప్రభుత్వ చేతకాని పాలన వల్ల సమస్యలు వచ్చాయన్నారు. వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

### సముద్రంలో కలిసే నీటినే వాడుకుంటున్నాం

నదులు ప్రవహించే వరుసలో చూసుకుంటే ఆంధ్రప్రదేశ్ చిట్టచివర ఉందని చంద్రబాబు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నేను తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక ప్రాజెక్టులు పూర్తి చేసి తెలంగాణకు నీళ్ళందించామని అన్నారు. ఇప్పుడు సముద్రంలోకి వెళ్లే నీరు ఉపయోగించుకోవాలని చూస్తున్నామని, వృథాగా సముద్రంలోకి పోయే నీటిని ఏపీ ఉపయోగించుకునే అవకాశం ఉందని, వాటినే వాడుకుంటున్నామని ఆయన తెలిపారు. ఏపీలో ఎన్డీయే చిత్తశుద్ధితో ప్రజల కోసం పని చేస్తోందని ఆయన అన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణ రచ్చ.. కేంద్రప్రభుత్వం వర్సెస్ రాష్ట్రప్రభుత్వం!

మొదటి పేజి తరువాయి



అయితే రాష్ట్ర ప్రభుత్వమే రైతుల విషయంలో సానుకూలంగా లేదని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణ విషయంలో రచ్చ కేంద్ర ప్రభుత్వం వర్సెస్ రాష్ట్ర ప్రభుత్వం అన్నట్టు గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణ పరిహారం విషయంలో జరుగుతున్న రచ్చ అంతా ఇంతా కాదు. రైతులు నిరసనలు చేస్తూ భూసేకరణను అడ్డుకుంటున్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం తక్కువ పరిహారం నిర్ణయించటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు వాపోతున్నారు. అయితే నేషనల్ హైవే కోసం సేకరించే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని, ఇందుకు కేంద్రం డబ్బులు చెల్లిస్తుందిరైతుల డిమాండ్ ఇదే రాష్ట్రప్రభుత్వం సరైన ధర నిర్ణయించి కేంద్రానికి పంపాలని రైతులు కోరుతున్నారు. అయితే కేంద్రమే పరిహారం విషయంలో నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ప్రభుత్వం , రాష్ట్రమే రైతులకు అన్యాయం చేస్తుందని కేంద్రం చెప్తున్న పరిస్థితి ఉంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని రేవంత్ సర్కార్ తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం విషయంలో కేంద్రంపై అపవాదు వేయడం సమంజసం కాదు తెలంగాణ రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, లేదంటే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని చెప్తున్న రైతాంగానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తమ మద్దతు తెలిపారు. భూసేకరణ కోసం కలెక్టర్లతో కమిటీ వేసి ప్రాంతాలవారీగా వాస్తవ ధరలు నిర్ణయించాలని, ఆ నివేదికను కేంద్రానికి పంపాలని వారు చెప్తున్నా రాష్ట్రం మాత్రం ఈ విషయంలో స్పందించటం లేదని అంటున్నారు. పరిహారం నష్టం కలగకుండా ఇస్తేనే భూములు ఇస్తామన్న రైతులు తెలంగాణా రాష్ట్రంలో హైవేల నిర్మాణం కోసం కేంద్రం దూకుడుగా ముందుకు వెళ్తుందని బీజేపీ నేతలు చెప్తుంటే, ఏ ఇబ్బంది అయినా కేంద్రం వల్లే వస్తుందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు కాంగ్రెస్ నేతలు. ఏది ఏమైనా తెలంగాణా ప్రగతి కోసం నిర్మాణం చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే విషయంలో రెండు ప్రభుత్వాల మధ్య వివాదం పరిష్కారం కావాలని, రైతులకు నష్టం కలగకుండా చూడాలని భూములను ఇవ్వం అంటున్న రైతులు కోరుతున్నారు. పరిహారం నష్టం కలగకుండా ఇస్తేనే భూములు ఇస్తామని అంటున్నారు.

## ఆరోజు జగన్‌తో కేసీఆర్

## స్నేహంగా మెలిగారు!: ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ : కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌తో స్నేహంగా ఉంటూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన జల దోపిడీకి సహకరించారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆనాడు ఏపీ ప్రభుత్వం చేసిన జల దోపిడీకి కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత బీఆర్‌ఎస్‌దేనని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కృష్ణా జలాల్లో 500 టీఎంసీల కోసం పోరాడుతున్నామని ఆయన స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణకు చాలా అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. జగన్ హయాంలో పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచినా, అక్రమంగా ముచ్చుమర్రి నిర్మిస్తున్నా కేసీఆర్ మౌనంగా ఉన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయి ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా అద్భుతంగా ఉండేదని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు రాలేదు కానీ, బీఆర్‌ఎస్ నేతల జేబులు మాత్రం నిండాయని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్షా ముప్పై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, మేడిగడ్డ కూలిపోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు పదేళ్లు అధికారంలో ఉండి కనీసం టెలిమెట్రీలు కూడా ఏర్పాటు చేయలేదని ఆయన విమర్శించారు.

## ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ప్రమాణస్వీకారానికి

## హాజరైన ఏపీ సీఎం, డిప్యూటీ సీఎం

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. ఆమె చేత లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణం చేయించారు. ఆమెతో పాటు పలువురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇక ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో పాటు ఏపీ నుంచి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ ను ప్రధాని మోదీ అప్యాయంగా పలకరించారు. ప్రత్యేకంగా పవన్ గురించి మాట్లాడుతూ నవ్వులు పూయించారు. కాగా, ఇటీవల వెలువడిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కమలం పార్టీ బంపర్ మెజారిటీతో గెలిచిన విషయం తెలిసిందే. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు గాను బీజేపీ 48 స్థానాలను కైవసం చేసుకోవడం విశేషం. అటు ఆప్ కేవలం 22 సీట్లకే పరిమితమైంది. దీంతో దాదాపు 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ జెండా పాతింది.

## అందుకే చంద్రబాబు నీళ్లను

## తరలించుకుపోతున్నారు: హరీశ్ రావు



హైదరాబాద్ : కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనం వహించడం వల్లే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యథేచ్ఛగా నీటిని తరలించుకుపోతున్నారని బీఆర్‌ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. కేంద్రమంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి నీళ్లు తెస్తారో లేదో తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈరోజు తెలంగాణ భవన్‌లో కృష్ణా జలాల దోపిడీ అంశంపై ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ అధికారంలో లేకపోవడంతోనే ఆంధ్రప్రదేశ్ నీటిని తరలించుకుపోయే పరిస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. బీజేపీ అసలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ వైఖరి తెలంగాణ ప్రజలకు శాపంగా పరిణమించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరమైతే నీటి కోసం ప్రధాన మంత్రి కార్యాలయం ఎదుట ధర్నా చేయడానికి కూడా తాను సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. కృష్ణా జలాలు దోపిడీకి గురవుతుంటే ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు పదవులు ఎందుకని నిలదీశారు. ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీ కిషన్ రెడ్డికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరవాలని హితవు పలికారు.

## జగన్ వర్సెస్ పవన్

## - సైలెంట్ ఆపరేషన్, కొత్త టర్న్..!!

మొదటి పేజి తరువాయి

పవన్ ను లక్ష్యంగా చేసుకున్న జగన్.. ఇప్పుడు ఎక్కడా పవన్ పేరు ప్రస్తావన చేయటం లేదు. అదే సమయంలో జగన్ ప్రభుత్వం పైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్నా.. జనసేన నుంచి స్పందన కనిపించటం లేదు. అసలు ఏం జరుగుతోంది.. ఎవరి వ్యూహాలేంటి.. జగన్ లెక్క మారిందా కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలల పాలన పూర్తి కానుంది. కూటమి ప్రభుత్వంలో చోటు చేసు కొంటున్న పరిణామాల పైన మాజీ సీఎం జగన్ స్పందిస్తున్నారు. విజయవాడలో వరదల నుంచి మొదలైన విమర్శలు.. తాజాగా మిర్చి రైతుల అంశం వరకు సీఎం చంద్రబాబు లక్ష్యంగా మాజీ సీఎం జగన్ విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం వరకు దత్తపుత్రుడు అని విమర్శించిన జగన్.. ఇప్పుడు ఎక్కడా పవన్ ప్రస్తావన చేయటం లేదు. పవన్ వివాహాల గురించి పదే పదే మాట్లాడిన జగన్ పూర్తిగా పవన్ పేరును తీసుకురాకుండా కేవలం ముఖ్యమంత్రి పైనే రాజకీయం గా గురి పెడుతున్నారు.

ఇది ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఆసక్తి కరంగా కనిపిస్తోంది. చంద్రబాబు లక్ష్యంగా జగన్ నేరుగా పవన్ పైన ఎలాంటి విమర్శలు చేయకపోవటంతో ఆ పార్టీ నుంచి జగన్ పైన విమర్శ లు తగ్గాయి. అదే విధంగా చంద్రబాబు లక్ష్యంగా జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నా.. జనసేన నుంచి మాత్రం స్పందన కనిపించటం లేదు. ఇక్కడ అసక్తికర చర్చ జరుగుతోంది. జగన్ పాలన గురించి ఎన్నికల వరకు తీవ్ర విమర్శలు చేసిన పవన్.. ఇప్పుడు మాత్రం సైలెంట్ గా ఉంటున్నారు. టీడీ పీ నేతలు జగన్ విమర్శలను కౌంటర్ చేస్తున్నా.. జనసేన మాత్రం వేచి చూసే ధోరణితో ఉన్నట్లు కనిపిస్తోంది. తిరుపతిలో కిరణ్ రాయల్ వ్యవహారంలో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు పెద్ద ఎత్తున పోస్టింగ్స్ చేసినా.. పార్టీ నేతలు మాత్రం పెద్దగా స్పందించలేదు. మౌనం వెనుక ఎన్నికల్లో పవన్ పైన చేసిన వ్యక్తిగత విమర్శల కారణంగా జరిగిన నష్టం వైసీపీ గుర్తించిందనేది మరో విశ్లేషణ. కొత్తగా బాధ్యతలు చేపట్టిన పవన్ కంటే.. ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు తన ప్రత్యర్థిగా జగన్ భావిస్తున్నట్లు కనిపిస్తోంది. కూటమిలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో పవన్ కొంత ఇబ్బంది కర పరిస్థితుల్లో ఉన్నారనే చర్చ కొనసాగుతోంది. ఈ సమయంలోనే చంద్రబాబు పైన దాడి తీవ్రత పెంచటం జగన్ వ్యూహం గా స్పష్టం అవుతోంది. కూటమిలో పరిణా మలతోనే జగన్ తన రూటు మార్చినట్లు వైసీపీ నేతలు అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో పవన్ మౌనం ఆసక్తి కరంగా మారుతోంది. దీంతో, రానున్న రోజుల్లో జగన్ - పవన్ ఇద్దరి రాజకీ యం ఏ విధంగా ఉంటుందనేది ఆసక్తిని పెంచుతోంది.

# ఐదేళ్లు దోచుకున్నారు..

మొదటి పేజి తరువాయి

అధికారం అనుభవిస్తూ ఖాళీగా కూర్చున్నారని మండిపడ్డారు. పార్టీ పాలసీకి, తండ్రి ఆశయాలకు విరుద్ధంగా బీజేపీకి దత్తపుత్రుడిగా మారారని విమర్శించారు. ప్రజల సంపదను ప్యాలెస్‌కు మళ్లించుకున్నారని విమర్శించారు. ఐదేళ్లు ఖాళీగా ఉండి ఎన్నికల ముందు సిద్ధం అంటూ బయటకు వచ్చారని తెలిపారు. ఐదేళు పని చేయకుండా ఖాళీగా ఉన్నారని తెలిసి ప్రజలు మిమ్మల్ని పనికి రాకుండా చేశారని మండిపడ్డారు. 151 సీట్ల నుంచి వైసీపీని 11 సీట్లకు ప్రజలు పరిమితం చేశారని.. అయినా కూడా మీ వైఖరీలో మార్పు రావడం లేదని విమర్శించారు. చివరకు ప్రతిపక్ష హోదా లేకుండా ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. మిర్చి రైతుల కష్టాలపై వైసీపీ కంటే ముందుగానే కూటమి ప్రభుత్వాన్ని తాము ప్రశ్నించామని తెలిపారు. రేట్ల హెచ్చుతగ్గులపై రైతు నష్టపోకుండా రూ.5వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి పెట్టాలని డిమాండ్ చేశామని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వెంటనే నిధులు తీసుకురావాలని కూటమి ప్రభుత్వాన్ని నిలదీశామని అన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా పెట్టుబడి సహాయం రూ.20 వేలను వెంటనే అమలు చేయాలని తాము డిమాండ్ చేశామన్నారు.

ప్రతి నెల కూటమి హామీలపై ఏపీ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నామని గుర్తుచేశారు. అసెంబ్లీలో అడిగే అవకాశం కాంగ్రెస్ పార్టీకి లేదు కాబట్టి.. 11 సీట్లతో అసెంబ్లీకి వెళ్లే అవకాశం మీకుంది కాబట్టి.. వైసీపీని శాసన సభకు వెళ్లాలని డిమాండ్ చేశామన్నారు. రైతుల పట్ల కూటమి నిర్లక్ష్యాన్ని సభ వేదికగా ఎండగట్టాలని వైసీపీని అడిగామని అన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూనే, వైసీపీ సభ్యులు అసెంబ్లీకి వెళ్లాలని కోరితే.. ప్రజల పక్షాన నిలబడాలని అడిగితే.. వ్యక్తిగత అజెండా అంటూ వైసీపీ నేతలు భుజాలు తడుముకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ప్రజలకు సమాధానం చెప్పకుండా దాటవేయడం మీ అవివేకానికి నిదర్శనమని ఆక్షేపించారు. మళ్లీ మళ్లీ వైసీపీని అడుగుతూనే ఉంటామని స్పష్టం చేశారు. అసెంబ్లీకి వెళ్లే అంశంపై వైసీపీ పాలసీ ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. వైసీపీ సభ్యులు అసెంబ్లీకి వెళ్లకపోతే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇంట్లో కూర్చొని ప్రెస్ మీట్‌లు పెట్టడానికి కాదు ప్రజలు మీకు ఓట్లు వేసిందని విమర్శించారు. దమ్ముంటే తమ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని వైఎస్ షర్మిల సవాల్ విసిరారు.

# వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బీసీ రమేష్ గౌడ్కి అభినందనలు



రేపల్లె (జనం రిపోర్టర్ ):ప్రపంచ ప్రఖ్యాతి చెందినటువంటి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ - లండన్ సంస్థ అందిస్తున్నటువంటి ఇంటర్నేషనల్ ఎక్సెన్సీ అవార్డ్ ని ఈరోజు దుబాయిలో ది అట్లాంటిక్స్ నందు బీసీ రమేష్ గౌడ్ . అందుకోవటం జరిగింది ,నిస్వార్ధమైనటువంటి సేవా కార్యక్రమాలు మరియు ప్రజలను ఎక్కువగా ప్రభావితం చేసినటువంటి విభాగంలో భాగంగా ఎంపికైనటువంటి బీసీ రమేష్ గౌడ్ ని .పలువురు ప్రముఖులు అభినందించడం జరిగింది ,ఈ కార్యక్రమంలో మన దేశం నుండి కేంద్రమంత్రి రాందాస్ అథవలి గారు, వరల్డ్ బ్యాంక్ ఆఫ్ రికార్డ్స్ సీఈవో సంతోష్ శుక్లా , దుబాయ్, చైనా, రష్యా, జర్మనీ లాంటి వివిధ దేశాలకు సంబంధించినటువంటి ప్రముఖులు పాల్గొనడం అభినందనీయం వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు ,కొనియాడారు

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీలు పంపిణీ



రేపల్లె ,(జనం రిపోర్టర్ ):మార్చి 1వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా రేపల్లె, నగరం లో ఉన్న ప్రతి కళాశాలకు వెళ్లి సుమారు 3,000 ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్ లు, పెన్నులు పరిటాల యవసేన దండమూడి ధరణి కుమార్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో అందజేయడం అభినందనీయం అని నగరం కళాశాల అధ్యాపకులు తెలియజేశారు పరిటాల యవసేన విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాల్సిన దనీ తెలియజేశారుఈ కార్యక్రమంలో సాయి తేజ, చైతన్య, ఉమర్ , కిరణ్ , గోపి మహేష్ , బాలు , మావయ్య ( రోవన్ ) పాల్గొన్నారు

# కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్. సిఐటియు అమరచింత లో మండల సదస్సు



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో ఈ రోజు సిఐటియు మండల్ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయంలో బీడీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బుచ్చన్న అధ్యక్షతన కేంద్ర బడ్జెట్ కార్మిక వర్గ పోరాటం అనే అంశం పైన మండల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సదస్సును ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె రాఘవ, ఐద్వా సంఘము జిల్లా నాయకురాలు అనంతమ్మ, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ప్రేమ కుమార్, అంగన్వాడి జిల్లా నాయకురాలు నాగేంద్రమ్మ, ఆర్ పి ల సంఘం జిల్లా నాయకులు ఖాజా మాట్లాడుతూ 2025- 26 సంవత్సరానికి రు,, 50.66 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ లోటును పూడ్చుకునేందుకు ప్రభుత్వ రంగ సంస్థలలోని రు,, 47 వేల కోట్ల విలువచేసే వాటాలను విక్రయించాలని ప్రతిపాదించారు. కేంద్ర బడ్జెట్ లో పారిశ్రామిక రంగానికి రు,, 5300 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం, 2024-25 బడ్జెట్లో రు,, 5624 కోట్లు కేటాయించగా ఈసారి రు,, 324 కోట్లు భారీ కోత విధించింది. అదే సమయంలో పారిశ్రామికవేతల రాయితీల కోసం మాత్రం రు,, 13,145 కోట్లు కేటాయించారు. కార్మిక సంస్కరణలను వేగవంతం చేసే చర్య లు చేపట్టారు. ప్రభుత్వ రంగ సంస్థలను పారిశ్రామిక రంగాన్ని ధ్వంసం చేసేదిగా బడ్జెట్ ఉన్నది. తీవ్రమైన నిరుద్యోగం, వేతనాలలో కోత, ప్రజలల్లో కొనుగోలు శక్తి కుచించుకుపోవడం వల్ల ఆర్థిక వ్యవస్థ డిమాండ్ తగ్గింది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలను 26 వేల రూపాయలకు పెంచాలని దేశవ్యాప్తంగా కార్మిక వర్గం డిమాండ్ను కేంద్ర ప్రభుత్వం బెఖతారు చేస్తున్నది. నరేంద్ర మోడీ విధానాలను, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ను నిరసిస్తూ పెద్ద ఎత్తున కార్మికులు పోరాటాలకు రావాలని ఈ సందర్భంగా వారు కార్మికులను కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు తిరుపతి తిరుమలేష్, చిన్న, రాజశేఖర్, మహేందర్, రంగన్న, వెంకటేశ్వరమ్మ, వజ్రమ్మ, రషీదా, పుష్పమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం , పుట్లూరు

### అనంతపురం జిల్లా సమితి ఆధ్వర్యంలో

### ఈరోజు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ,కి వినతి పత్రం ఇవ్వడం జపుట్లూరు



పుట్లూరు(జనం రిపోర్టర్ ):ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏ కాటమయ్య మరియు ఆంధ్ర ప్రదేశ్ జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు మరియు జిల్లా కార్యదర్శి నీళ్ళుపాల రామకృష్ణ , మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో కౌలు రైతులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు ఆహార పంటలు వాణిజ్య పంటలు కూరగాయల తదితర పంటలు పండిస్తున్నది కౌలు రైతులే వీరికి బ్యాంకుల నుండి పంట రుణాలు అందటం లేదు ,వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీలకు అప్పులు తీసుకొని పంటలు పండిస్తున్నారు, ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కుల చట్టం 2019 ప్రకారం గుర్తింపు కార్డులు పొందిన వారికి ఎటువంటి హామీలు లేకుండానే బ్యాంకుల నుంచి పంట రుణాలు పొందవచ్చు కానీ భూ యజమాని షూరిటీ సంతకం పెట్టాలని భూ యజమాని పంట రుణం తీసుకోకుండా ఉండాలని భూ యజమానులతో అధికారులు మాకు ఫోన్లు చేపించండి ప్రత్యేకంగా హామీ ఇవ్వాలని ఇప్పటికే భూ యజమానికి ఎటువంటి అప్పులు ఉండకూడదని అనేక ఆంక్షలు పెడుతూ కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వకుండా బ్యాంకులు తిరస్కరిస్తున్నాయి, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఈరోజు అనంతపురం జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ,కి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా పలు డిమాండ్లు చేయడం జరిగినది కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బ్యాంకులు కౌలు రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు తక్షణమే ఇవ్వాలని కౌలు రైతులు సాగు చేస్తున్న భూమి యొక్క దామాసాన్ని బట్టి, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు జారీ చేయాలని, ప్రతి కౌలు రైతుకు రెండు లక్షల వరకు వడ్డీ లేకుండా హామీలేని పంట రుణాలు మంజూరు చేయాలని గుర్తింపు కార్డులు లేని కౌలు రైతులు అందరికీ ప్రజల జి పద్ధతిలో కౌలు మిత్ర గ్రూపులో ఏర్పాటు చేసి వంట రుణాలు అందించాలని దేవాదాయ ధర్మాదాయ. వక్ఫ్ భూములు సాగు చేస్తున్న కౌలు రైతులకు కూడా పంట రుణాలు ఇవ్వాలని జిల్లా స్థాయిలో జరిగే సమీక్ష సమావేశంలో కౌలు రైతులను కౌలు రైతుల సంఘాల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని మేనేజర్ ,కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది తెలిపారు ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు ఏ.చిన్నకుళ్ళాయప్ప, మరియు కౌలు రైతులు రమణా నాయక్ ,ఓబులపతి , బండి గోవిందరాజులు,ముసలప్ప, పోతున్న, ఓబులపతి, తదితరులు పాల్గొన్నారు ఇట్లుఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం అనంతపురం జిల్లా సమితి

# రాష్ట్రంలో ఆగని రైతు ఆత్మహత్యలు

### సజీరాబాద్ తాండకు చెందిన కత్రావత్ భారతిఅనే మహిళ రైతు మృతి..!!

### సాగు నీరు రాక ఒక మహిళా రైతు.. అప్పుల బాధతో మరో రైతు ఆత్మహత్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: పరిగి ఫిబ్రవరి 20 (జనం రిపోర్టర్) వికారాబాద్ జిల్లా పరిగి మండలం సజీరాబాద్ తండాకు చెందిన కత్రావత్ భారతి అనే మహిళా రైతు గత ఏడాది ఇంటి నిర్మాణం కోసం అప్పు చేసింది.తనకున్న రెండు ఎకరాల పొలానికి సాగు నీరు అందక పంట ఎండిపోయే స్థితికి వచ్చింది.. దీంతో మనస్తాపంతో పొలంలోనే విద్యుత్ టవర్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.కామారెడ్డి జిల్లా గాంధారి మండలం గుర్జాల్ తండాకు చెందిన సుప్పరి మాణిక్యం (49) అనే రైతుకు రైతు భరోసా రాక, రుణమాఫీ అవ్వక, కొడుకు కొలువు వస్తుందని నమ్మకం లేక, అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్తాపంతో పొలంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

# గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని 11 మైన్ క్రాస్ వద్ద 96.770 కిలోల గంజాయి పట్టివేత.....

### 2 కార్లు సీజ్,

### ఆరుగురు నిందితులపై కేసు నమోదు.....

రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 20. రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీ కేసు వివరాలను వెల్లడించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి లోని, పెద్దపల్లి జోన్ లో గల గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో



పోలీస్ కమిషనర్ రామగుండము శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీసీపీ పెద్దపల్లి చేతన ఆద్వర్యం లో, ఏసీపీ గోదావరిఖని ఎం. రమేష్ పర్యవేక్షణ లో గుట్టు గా తరలిస్తున్న గంజాయి ముఠాను బుధవారం గోదావరిఖని టూ టౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11ఎ మైన్ క్రాస్ వద్ద వాహనాల తనిఖి చేస్తుండగా, 2 కార్లలో తరలిస్తున్న 96.770 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు, 2 వాహనాలు సీజ్ చేసి



ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు.

**పట్టుబడిన నిందితుల వివరాలు..**

1. ఉదయ్ వీర్ వయస్సు: 32 సంవత్సరాలు, వృత్తి లేబర్, దాడ్కి, సయ్యమ్, ఆగ్రా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం, 2.రాజ్ లోధి సంజు వయస్సు: 35 సంవత్సరాలు,వృత్తి మజ్దూర్, ఎదల్పూర్, ధోల్పూర్, రేజస్థాన్ రాష్ట్రం.ఎ3. కేశవ్ ఖరా వయస్సు: 25 సంవత్సరాలు, వృత్తి బీజాపూర్, ఖుర్జీ, నందేపూర్, సెమల, కోరుపుత్, ఒడిస్సా రాష్ట్రం, (బొలెరో నియో కారు యజమాని)ఎ 5. సోమంత ఖోరా, వయస్సు: 50 సంవత్సరాలు, సెమలే, బీజాపూర్, రోరాపుట్, సిమ్లా, ఒడ్లిస్సా రాష్ట్రం. పరారిలో ఉన్న నిందితులు... 4. సూరజ్ (వెర్నాకారు యజమాని) 6. అర్జున్ భోరి, జగదల్పూర్, ఛత్తీస్గఢ్ రాష్ట్రం, (సరఫరాదారు).స్వాధీనం చేసుకొన్నా వాటి వివరాలు..1.96.770 కిలోల గంజాయి,2 కార్లు,6 సెల్ ఫోన్లు.రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ లో గల గోదావరిఖని టూ టౌన్ పోలీసులు వాహనాలు తనిఖి చేస్తుండగా 11ఎ మైన్ మీదుగా మహారాష్ట్ర కు తరలిస్తున్నారన్న 11ఎ మైన్ స్టేజీవద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. అటువైపుగా వస్తున్న కార్లను ఆపి తనిఖీ చేయగా, అందులో 96.770 కిలోల ఎండు గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకొని విచారించగా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఉదయ్ వీర్, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కేశవ్ ఖర, సోమనాథ్ ఖర, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన రాజులోథి సంజు అను వారు ఒక ముఠాగా ఏర్పడి, గంజాయిని తరలిస్తున్నారని తెలిపారు. చత్తీస్గడ్ రాష్ట్రంలోనీ జగదల్పూర్ నుండి మంథని మీదుగా మహారాష్ట్ర కు తరలిస్తున్న క్రమంలో పక్కాసమాచారం మేరకు పోలీస్ వారు 11ఎ మైన్ క్రాస్ వద్ద వాహనాల తనిఖీలో పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన 96.770 కిలోల గంజాయి విలువ రు. 48,38,000. ఉంటుందని తెలిపారు. సీపీ మాట్లాడుతూ గంజాయి రహిత కమీషనరేట్ గా మార్చడానికి రామగుండం కమీషనరేట్ పోలీస్ విన్నూత కార్యక్రమలు చేపడుతూ, ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ, అవగాహన కల్పించడం జరుగుతుంది. కమీషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు, నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు. గంజాయి అక్రమ రవాణాపై ,గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్నవారిపై నిఘా ఉంచి గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి, గంజాయి సేవించే వారిని వారికి గంజాయి అందించే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఎక్కడైనా గంజాయిని పండించినా, అమ్మినా అక్రమంగా రవాణా చేస్తున్నా తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. యువకులు గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసై తమ విలువైన భవిష్యత్తును పాడు చేసుకోవడంతో పాటుగా, తమ కుటుంబాలను మొత్తం ఇబ్బందులలోకి నేట్టేస్తున్నారని అంతేకాక గంజాయి మత్తులో, డబ్బుల కోసం నేరాలు చేయడానికి సైతం వెనకాడరని తెలిపారు. ఇలా జరగకుండా ఉండాలంటే గంజాయి అనే మహమ్మారిని మనం అందరం కలిసి అంతం చేయాలని గంజాయి రహిత కమీషనరేట్ నిర్మాణం లో అందరు భాగస్వాములు కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.ఇట్టి ముఠా ను పట్టుకోవడం లో చాకచక్యం గావ్యవహరించి న స్పెషల్ బ్రాంచ్ రామగుండం, టాస్క్ ఫోర్స్ రామగుండం, గోదావరిఖని టూ టౌన్ పోలీసు సిబ్బందినీ పోలీస్ కమీషనర్ గారు అబినందించారు.

# జీవిత బీమా సంస్థలో క్లాస్ త్రీ ఫోర్ ఉద్యోగాల భర్తీకై రిక్రూట్మెంట్ చేపట్టాలని

వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):భారతీయ జీవిత బీమా సంస్థ లో క్లాస్ త్రి ఫోర్ ఉద్యోగాల ఖాళీల భర్తీ కొరకై వెంటనే రిక్రూట్మెంట్ చేపట్టాలని, అదేవిధంగా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ( ఏఐఐఈఏ) సంఘానికి గుర్తింపు ఇవ్వాలని రెండు డిమాండ్లతో ఎల్ఐసి లోని ఉద్యోగస్తులు అందరూ గురువారం ఒక గంట పాటు విధులు బహిష్కరించి సమ్మె నిర్వహించడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో గద్వాల బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన సీఈవో పేరిట దేశంలోని అన్ని శాఖలలోనూ, అన్ని కార్యాలయాలలోనూ వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ, యాజమాన్యం నుండి ఎలాంటి స్పందన కనబడలేదు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం గద్వాల ఎల్ఐసి ఉద్యోగులు సమ్మెలో పాల్గొని నినాదాలు చేసినట్లు తెలిపారు. భారతదేశంలో ఉన్నటువంటి ఎల్ఐసి లోని 8 జోనల్ ఆఫీసుల ముందు, 113 డివిజనల్ ఆఫీసులో ముందు, 2048 బ్రాంచ్ ఆఫీస్ లో ముందు వన్ అవర్ వాక్ అవుట్ స్ట్రైక్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 100% క్లాస్ త్రీ క్లాస్ ఫోర్ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా 2012 నుండి ఇప్పటిదాకా క్లాస్ త్రీ క్లాస్ ఫోర్ ఉద్యోగుల నియామకాలు లేవు. అంతేకాకుండా 2017 నుండి 2024 మధ్యకాలంలో 15వేల మంది ఉద్యోగులు పదవి విరమణ పొందినారు. ముందు ముందు ఇంకో నాలుగు ఐదు సంవత్సరాలలో మిగిలినటువంటి ఉద్యోగులలో 50% ఉద్యోగస్తులు పదవి విరమణ పొందుతున్నారు. అప్పటికి ఎల్ఐసి లో క్లాసిక్లాస్ఫోర్ ఉద్యోగులు 25 వేల నుండి 30 వేల మధ్యలో ఉద్యోగులు మిగులుతారు. భారతదేశమంతటా ఎల్ఐసి పాలసీదారులు దాదాపుగా 42 కోట్ల పాలసీదారులు ఉన్నారు ఈ 42 కోట్ల పాలసీదారులకు సర్వీస్ చేయడానికి 30 వేల మంది ఉద్యోగస్తులు మాత్రమే మిగులుతారు ఏ రకంగా సర్వీసు చేయగలరు పదవిలో ఉన్నటువంటి అధిక ఒత్తిడి వల్ల మానసికంగా కృంగి పోతారు కాబట్టి తక్షణమే మేనేజ్మెంట్ క్లాస్ త్రీ మరియు క్లాస్ ఫోరనియామకాలు జరపాలని బంగి రంగారావు




మాట్లాడడం జరిగింది. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్కు గుర్తింపు లేకపోవడం వల్ల బైపాక్షిక చర్చలు అధికారికంగా జరగట్లేదు. వేతన సవరణ వంటి ఆర్థిక ప్రయోజనాలను నేర్పుతో, ఓర్పుతో అత్యధికంగా సాధిస్తున్న సంస్థకు సంబంధించిన విషయాలను సహాయతుకంగా చర్చించడానికి యజమాన్యం వెనుకాడుతుంది. చర్చలో ఎవరు పాల్గొనాల్లో కూడా ముందస్తు షరతులు పెడుతుంది. ఇది పారిశ్రామిక ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిది. ఈ సంవత్సరము జనవరి 20వ తారీకున ఎల్ఐసి సంస్థ అభివృద్ధి లక్ష్యంగా (ఎం ఏ డి) మిలీనియం డే సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా ఏ ఐ ఐ ఈ ఏ యూనిట్ల చొరవ తీసుకోవడం వల్లే ఆరు లక్షల పాలసీలు మరియు పదకొండు వందల కోట్ల రూపాయల పైబడి ప్రీమియంను ఎల్ఐసి సంస్థ సేకరించగలిగింది. అదే ఏ ఐ ఐ ఈ ఏ కన్నెర్ర చేస్తే ఎలా ఉంటుందో ఈరోజు ఒక గంట జరిగే సమ్మె టీజర్ లాంటిది మాత్రమే. ఏ ఐ ఐ ఈ ఏ చాలా పద్ధతి గల సంఘం. కొన్ని సంఘాలు కోపంతో పోరాడుతాయి లేకపోతే బాల ప్రదర్శన చేయడానికి పోరాడుతాయి కానీ ఏ ఐ ఐ ఈ ఏ అలా కాదు చాలా శ్రద్ధగా పోరాటం చేస్తుంది. ఏదో ఒక గోడ కడుతున్నట్లు ఒక గులాబీ మొక్కకు అంటూ కడుతున్నట్లు చాలా జాగ్రత్తగా పద్ధతిగా పోరాడుతుంది అని భంగి రంగారావు అన్నారు. అటు ఎల్ఐసి సంస్థ ప్రయోజనాలు ఇటు ఉద్యోగుల బాగోగులు రెండు కండ్లుగా సమానంగా చూసే సంఘం భారతదేశంలో ఏదైనా ఉంది అంటే అది ఏకైక ఏఐఐఈఏ సంగం అట్టి సంఘానికి గుర్తింపు ఇవ్వాలని మేనేజ్మెంట్ను కోరినారు. 1996 ఎల్ఐసి సంస్థలో నియామకము నోటిఫికేషన్ (హైదరాబాద్ మరియు సికింద్రాబాద్)ప్రకారం ఎల్ఐసి లో జాయిన్ అయిన ఉద్యోగస్తులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఎంఎస్ నెంబర్ 57 తక్షణమే అమలు చేసి 1995 పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ఇప్పటికీ అనేక దఫాలుగా యజమాన్యం ను డిమాండ్ చేయడం జరిగింది కానీ కేంద్ర ప్రభుత్వం అడుగుజాడల్లో మేనేజ్మెంట్ నడుస్తూ వస్తుంది కాబట్టి మేనేజ్మెంట్ తక్షణమే ఓల్డ్ పెన్షన్స్ కీమును తీసుకురావాలని రంగారావుగా కోరినారు. ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే ముందు ముందు ఏ ఐ ఐ ఈ ఏ ఇచ్చేటువంటి పిలుపుతో ధర్నాలకు వెళ్లడానికి కూడా వెనకాడమని మేనేజ్మెంట్ కు తెలియజేస్తున్నాం. ఇట్టి కార్యక్రమంలో బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి పంగి రంగారావు గారు ప్రెసిడెంట్ సూరజ్ గారు, పద్మావతి, రంగయ్య గారు, చంద్రశేఖర్ , నర్సింగ్ , రాఘవేంద్ర , మల్లికార్జున్ , సుదర్శన్, శివశంకర్ , కృష్ణ చైతన్య గారు, శైలేష్ , లక్ష్మీకాంత్, ప్రవీణ్ గ, అమరేందర్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు కొనసాగుతున్న జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం





శింగనమల నియోజకవర్గం /నార్పల ఫిబ్రవరి 20( జనం న్యూస్) మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంను మండల విద్యాధికారి మరియు కోర్స్ డైరెక్టర్ కృష్ణయ్య, సిడిపిఓ భారతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు 120 రోజుల సర్టిఫికెట్ కోర్సు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని ఎంఈఓ మరియు సిడిపిఓ తెలిపారు. జ్ఞానజ్యోతి ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడవరోజు శిక్షణ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి అధ్యక్షతన అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణను ఇవ్వడానికి రిసోర్స్ పర్సన్స్ ఎల్లప్ప, రవికుమార్, హనుమంతు ఐసిడిఎస్



మధుమాలిని, సునాలిని తదితరులు శిక్షణ ఇచ్చారు. జ్ఞానజ్యోతి యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా అంగన్ వాడి కార్యకర్తలకు 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలలో పునాది అభ్యసన మెరుగుపరచడానికి, అంగన్వాడి టీచర్ల బోధన నైపుణ్యాలను పెంపొందించడానికి, ప్రీస్కూల్ పిల్లలను పాఠశాలకు సంసిద్ధం చేయడానికి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని సూపర్వైజర్స్ తెలిపారు. అంగన్వాడి పాఠశాలకు పిల్లలు ఆనందంగా పాఠశాలకు రావడం, హాజరు శాతం పెంచడం, ఆటపాటల, మాటల ద్వారా పిల్లల విద్యాభ్యాసం నేర్పించడం తదితరాంశాలు ఈ శిక్షణలో నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో నార్పల మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు అందరూ శిక్షణలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మక్తల్ ఎమ్మెల్యే



అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):నారాయణపేట జిల్లాలో నేడు జరగబోయే ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యేలు పర్ణిక రెడ్డి డా. వాకిటి శ్రీహరి అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ ఏర్పాట్లను పరిశీలించారు. షాద్ నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ముఖ్య నాయకులు. ఈ సందర్భంగా మీడియాతో మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, నారాయణపేట జిల్లా కేంద్రంలో రేపు పలు అభివృద్ధి కార్యకలాపాలను ప్రారంభించడానికి విచ్చేయనున్నా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజానీకాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ప్రసన్నా రెడ్డి గార్లు జిల్లా ముఖ్యనాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎంఎస్ లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ,సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రా పై చేసిన అసత్య ఆరోపణలను వెంటనే వెన్నకి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలి....

### తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్.....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 20. ఫిబ్రవరి 12న జరిగిన ఎబికెఎంఎస్ సమావేశంలో చివరి రోజున, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి వర్యులు జి.కిషన్ రెడ్డి సమక్షంలో బీఎంఎస్ లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రా పై చేసిన అసత్య ఆరోపణలను చేశారని,ఒక సీనియర్ నాయకుడిగా,సి ఎం పి ఎఫ్ ఓ యొక్క బి ఓ టి సభ్యులుగా ఉండి వాస్తవాలు తెలుసుకోకుండా, రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేయటం సారి కాదని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి అని అన్నారు. అసలు డిఎచ్ఎఫ్ఎల్ లో పెట్టుబడి 2015లో జరిగింది, ఆ సమయంలో కేంద్రంలో యు పి ఎ ప్రభుత్వం లేదని ఎన్డీఏ ప్రభుత్వం ఉందని గుర్తు చేశారు. బి ఓ టి సభ్యుడిగా ఉన్న మీరు డిఎచ్ఎఫ్ ఎల్ లో పెట్టుబడి ఎవరి హయాంలో జరిగిందో తెలుసుకోవాలి అని హితవు పలికారు. 2019లో ఈ విషయం వెలుగులోకి వచ్చినప్పుడు, ఎం చేశారో చెప్పాలని, 10 ఏళ్ళు గా సీబీఐ తో ఎందుకు దర్యాప్తు చేయించలేదో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకొని సీబీఐ తో విచారణ జరిపించాలి, లేని పక్షంలో ఐఎన్టియుసి పక్షాన కార్మికుల కోసం బిఎంఎస్, కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని హెచ్చరించారు. ఇక పోతే పదేళ్ల కేంద్రం లో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం బొగ్గు గని కార్మికులకు ఏం చేసిందో చెప్పాలని , 1972-73 లో నాటి ప్రధాని ఇందిరాగాంధీ విప్లవాత్మకమైన సంస్కరణల వల్ల బొగ్గు గనుల జాతీయకరణ, కార్మికుల వేతన సవరణ , సామాజిక భద్రత , ఉద్యోగ భద్రత కార్మికుల సంక్షేమం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా బాధ్యతాయుతమైన స్థానంలో ఉండి ఇలాంటి అసత్య ఆరోపణలు మాని కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు.

# అగ్నిబాధిత గిరిజన కుటుంబానికి జే.కే. సి ట్రస్ట్ ఛైర్మెన్ ఇంటి నిర్మాణ సామగ్రి వితరణ




ఎటపాక(జనం రిపోర్టర్ ):అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలం లోని కుమ్మురు గ్రామపంచాయతీ పరిధిలో గొర్లగూడెం గ్రామానికి చెందిన మడకం రామ్మూర్తి ఇల్లు అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయింది.కట్టుబట్టలతో కుటుంబం రోడ్ న పడింది.విషయం తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు ట్రస్ట్ ఛైర్మెన్ జమాల్ ఖాన్ బాధిత కుటుంబాన్ని సందర్శించి నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఇనుప పైపులు సిమెంట్ రేకులు మొత్తం 30,000 రూపాయల విలువగల సామగ్రి అందజేశారు.అగ్గి పడి అంత కొల్పోయి తీవ్రంగా నష్టపోయిన కుటుంబానికి ఆయన భరోసా కల్పించారు.ఇంకా ఏదైనా నిర్మాణ ఖర్చులు సామాగ్రి అవసరమైతే సహాయం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రియాజ్,రసూల్,షాజహాన్, గ్రామ పెద్దలు పాల్గోన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
శుక్రవారం - 21- ఫబ్రవరి-2025

# పత్తి కొనుగోలు మళ్లీ ప్రారంభం....

## చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్, పెద్దపల్లి ఎంపీ వంశీ కృషి, కేంద్ర వస్త్ర మంత్రిత్వ శాఖ, సీసీఐ చొరవతో సమస్య పరిష్కారం...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 20. తెలంగాణ, 10 రోజుల విరామం అనంతరం, పత్తి కొనుగోలు గురువారం నుండి మళ్లీ ప్రారంభమైంది, ఇది రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రైతులకు చాలా అవసరమైన ఉపశమనం తీసుకువచ్చింది. ఈ సమస్యను అధిగమించేందుకు, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్, పెద్దపల్లి ఎంపీ వంశీ కీలకంగా వ్యవహరించారు. కేంద్ర వస్త్ర మంత్రిత్వ శాఖ, సీసీఐ అధికారులతో నేరుగా చర్చలు జరిపి కొనుగోలు పునఃప్రారంభానికి కృషి చేశారు.

# ట్రేడ్ లైసెన్స్ రుసుం మొత్తం మార్చి లోపు చెల్లించనట్లయితే వ్యాపారులపై చర్య తీసుకోవడం తప్పదు....

## -జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 20. వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్స్ రుసుంవెంటనే చెల్లించి నగర పాలక సంస్థకు సహకరించాలని, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ కోరారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, అపరాధ రుసుం తో సహా ట్రేడ్ లైసెన్స్ రుసుం మొత్తం మార్చి లోపు చెల్లించనట్లయితే, మున్సిపల్ చట్టం 2019 ప్రకారం సదరు వ్యాపారులపై చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు . అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లైసెన్స్ ఫీ కూడా మార్చి 31 లోపు చెల్లించనట్లయితే ఏప్రిల్ 1, నుండి 25 శాతం పెనాల్టీ విధించడం జరుగుతుందని తెలిపారు. కొత్తగా ట్రేడ్ లైసెన్స్ పొందాలనుకున్న వారు , రెన్యువల్ చేసుకోదలచిన వారు "" వెబ్ సైట్ ద్వారా లేదా మీ సేవా కేంద్రాలలో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గది కొలతలు నమోదు చేసేటప్పుడు ఖచ్చితమైన వివరాలు ఇవ్వాలని అన్నారు. తప్పుడు కొలతలు నమోదు చేసినట్లు తనిఖీలో గుర్తిస్తే 25 రెట్ల పెనాల్టీ విధించడం జరుగుతుందని తెలిపారు. కొలతల్లో మార్పు అవసరమైనట్లయితే నగర పాలక సంస్థ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నగదు చెల్లింపులు లేకుండా ఆన్ లైన్ విధానం లోనే ట్రేడ్ లైసెన్స్ రుసుం చెల్లించాలని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ కు సంబంధించి వచ్చే ఫేక్ కాల్స్ కు స్పందించి మోసపోవద్దని హెచ్చరించారు . ట్రేడ్ లైసెన్స్ కు సంబంధించి పూర్తి వివరాలు కావలసిన వారు నగర పాలక సంస్థ కార్యాలయంలోని పారిశుద్ధ్య విభాగంలో సంబంధిత అధికారిని స్వయంగా లేదా ఫోన్ నెం . 9966626680 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకై టిడిపి శ్రేణుల ముమ్మర ప్రచారం...



ఎటపాక ఎటపాక,(జనం రిపోర్టర్ ):ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరబతుల రాజశేఖర్ మొదటి ప్రాధాన్యత ఓటు ను గుర్తించి ఓటు ను సద్వినియోగం చేసుకోవాలని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఉమ్మడి పశ్చిమ తూర్పుగోదావరి జిల్లాల పట్టభద్రుల అభ్యర్థి ని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించి పట్టభద్రులకు వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఐదేళ్ల పాలనలో యువత, ఉద్యోగులు, పెన్షనర్లు వ్యాపారులు, రైతులు, మహిళలు తీవ్రంగా నష్టపోయారని కాలేజీలు యూనివర్సిటీలు ప్రైవేటు విద్యాసంస్థలు విద్యాసంస్థలు దెబ్బతిన్నాయని గత ప్రభుత్వం ప్రత్యేక డీఎస్సీ జరుపుతామన్న హామీపై మాట తప్పి మడమ తిప్పడం జరిగిందని గత ప్రభుత్వాల తప్పిదాలతో అనేకమంది తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని కూటమి బలపరిచే అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని ఎమ్మెల్సీ నియోజకవర్గ అబ్జర్వర్ దాడి రత్నాకర్ కోరడమైనది. ఎటపాక, మండలంలోని తోటపల్లి పోచవరం కూనవరం మండలంలోని జగ్గవరంలో



పలు ఎమ్మెల్సీ అభ్యర్థుల గ్రామాలలో ప్రచారం నిర్వహించి పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పుట్టి రమేష్ , నియోజకవర్గ నాయకులు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్, ఎన్నికల ఏజెంట్ బాచినేని శ్రీకాంత్, సీనియర్ నా యకులు దొంతు మంగేశ్వరరావు, ముప్వ శ్రీనివాసరావు, వల్లభనేనిచ్చేందు, నల్లజర్ల శ్రీనివాసరావు, నల్లజాల మధు, రాయి మాధవరావు, పండ రమాదేవి,పాయం దేవి ఎంపీటీసీ, కూనవరం మండల అధ్యక్షులు వరపాటి ప్రకాష్ రావు, సీనియర్ నాయకులు ఎడవల్లి భాస్కర్, మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు. రసూలు, ఉమామహేశ్వరరావు, గడ్డిపాటి ప్రసాదు, గడేసుల రంజిత్, ప్రేమ్చంద్, సోడే మధు, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి షరీఫ్, చింతూరు నాయకులు పి సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారి హని శ్రీ ఆధ్య పుట్టిన రోజు వేడుకలు



పొదిలి (జనం రిపోర్టర్ ):డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొండుకుదురు వాస్తవ్యులు, జనసేన పార్టీ స్టేట్ కోర్ కమిటీ సభ్యులు శ్రీ సుందరనీడి నాని గారు శ్రీమతి లావణ్యగారు దంపతులు వారి పాప , చిన్నారి హని శ్రీ ఆధ్య పుట్టిన రోజు సందర్భంగా నిరుపేదలకు భోజనం పెట్టాలన్న మంచి ఉద్దేశంతోటి హెూప్స్ ఫౌండేషన్ వారి ద్వారా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారికి భోజనం అందజేయడం జరిగింది భోజనాన్ని ఈరోజు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ మరియు హెూప్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు పొదిలి కాలేజీ రోడ్లోని శ్రీపతి నగర్ లో నిరుపేదల మధ్య మరియు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి ఆశ్రమంలోని వృద్ధుల మధ్యలో కేక్ కట్ చేసి తదుపరి పాప హనీ శ్రీ ఆధ్య కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తరువాత నిరుపేదలకు మంచి భోజనం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధా, బ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కౌశిక హరి కి రామగుండం ఎమ్మెల్యే ని విమర్శించే అర్హత లేదు...



రామగుండం(జనం రిపోర్టర్ ):కేసోరాం సిమెంట్ పర్మనెంట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి....రామగుండం:గురువారం పాలకుర్తి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో కార్మిక నాయకులు బయ్యపు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన కౌశిక హరి నిన్న పత్రిక సమావేశం లో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పై చేసిన అవాస్తవ ఆరోపణలు ఖండిస్తూ, వెంటనే ఆ ఆరోపణలు వెనక్కి తీసుకుని బేషరతుగా ఎమ్మెల్యే కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రామగుండం నియోజక వర్గాన్ని చిత్తశుద్ధితో అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాజ్ ఠాకూర్ ని రాజకీయ లబ్ధికోసం నిందిస్తే కాంగ్రెస్ శ్రేణులు ,ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు అని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్ ,పాలకుర్తి మాజీ సర్పంచ్ , కేశోరాం పర్మనెంట్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్సవేణి శ్రీనివాస్ ,పర్మనెంట్ యూనియన్ జనరల్ సెక్రటరీ దాడి మహేష్ ,మంచినీళ్ళ భాస్కర్, అమ్ముల కుమారస్వామి, పయ్యావుల శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# శరీర అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం



రేపల్లె, (జనం రిపోర్టర్ ):ఈ రోజు జ్ఞానజ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమం లో భాగంగా మూడవ రోజున శరీరకాభివృద్ధి లో స్థూల కాండరాల అభివృద్ధి కృత్యాలు, సూక్ష్మ కాండరాలయి అభివృద్ధి కృత్యాలు.భాషభివృద్ధి లో కథ చెప్పటం, సంభాషణకృత్యం మేధాభివృద్ధి లో రంగులు పరిచయం ఆకారాలు పరిచయం మొదలగు అంశాల పై శిక్షణ ఇవ్వటం జరిగింది. పిల్లలు నేర్చుకోవటానికి రంగులు, ఆకారాలు పరిచేయం చేయటానికి పరికరాలను ను అంగన్వాడీ కార్యకర్తలు తయారుచేయటం జరిగింది ప్రాజెక్ట్ పరిధిలో రేపల్లె మండలం నందు ఎంపీహెచ్ఆర్ఎస్3 వ వార్డ్ నందు 45 మంది అంగన్వాడీ కార్యకర్తలకు, ట్రిబుల్ ఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల రేపల్లె నందు 45 మంది కార్యకర్తలకు, ఉల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, రెండు బ్యాచ్ లలో 92 మంది అంగన్వాడీ కార్యకర్తలు ఈ శిక్షణ కార్యక్రమం కు హాజరు అయినారు. ఈ కార్యక్రమంలోఎఫ్ ఎల్ ఎన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ - సుభాని సిడిపిఓఎం సుచిత్ర ఎస్ జి టి లు టి సురేష్ ప్రభాకర్ - శివ జ్యోతి - సూపెర్వైసర్.మరియు అంగన్వాడీ కార్యకర్తలు...

# ఇంటి స్థలాలు ఇవ్వాలి ,, గ్రామాల వారిగా మూడు సెంట్లు స్థలం ఇవ్వాలి



నార్పల మండలం(జనం రిపోర్టర్ ): చామలూరు గ్రామం నందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నార్పల మండల సమితి ఆధ్వర్యంలో ఇంటి స్థలాల కొరకు అర్జీలు రాయిస్తున్న సిపిఐ నాయకులు ఎన్డీఏ ప్రభుత్వం ఎలక్షన్లలో హామీ ఇచ్చిన మేరకు పేదలకు పల్లెల్లో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు నివేచ స్థలాలు ఇవ్వాలని చామలూరు గ్రామం నందు ఈరోజు అర్జీలు రాయించి స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సాకే గంగాధర సహాయ కార్యదర్శి చాపల రామాంజి పార్టీ సీనియర్ నాయకుడు సుధాకర్ సూరి.అల్తాఫ్ ఉమాపతి. అంజనమ్మ కాంతమ్మ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి: కేశం నాగరాజు గౌడ్



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు నారాయణపేట జిల్లా కేంద్రంలో పర్యటిస్తారని ఆయన పర్యటనను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరాజుగౌడ్ పిలుపునిచ్చారు. గురువారం అమరచింత మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం అనంతరం ఆయన బహిరంగ సభలో ప్రసంగిస్తారని తెలిపారు. జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా హాజరై ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అగ్నివీర్ ఉచిత శిక్షణ నీ సద్వినియోగం చేసుకోవాలి...

## -అంతర్గాం ఎస్ఐ బి.వెంకట్...




రామగుండం:(జనం రిపోర్టర్ ):ఫిబ్రవరి19.పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కేంద్రంలోని యువతి యువకులు అగ్నివీర్ ఉచిత శిక్షణ నీ సద్వినియోగం చేసుకోవాలని, అంతర్గాం ఎస్ఐ బి.వెంకట్ గ్రామ యువకులకు తెలిపారు . అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో అంతర్గాం ఎస్ఐ బి. వెంకట్ ఆధ్వర్యంలో యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువతకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అగ్ని వీర్ నియామకాలకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఉచిత శిక్షణ ను గోదావరిఖని లోని స్థానిక జవహర్ స్టేడియం లో ఇవ్వనున్నారని, ఈ శిక్షణ పూర్తిగా ఉచితమని18సంవత్సరాలనుండి 21 వయస్సు వరకు ఉన్న పురుషులు, మహిళలు అర్హులని, ఈ శిక్షణ లో ఉచిత భోజనం, ఉండడానికి వసతి సౌకర్యం కల్పిస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న యువతి,యువకులు ఈ నెల 21శుక్రవారం సాయంత్రం 5 గంటల లోపు అంతర్గాం పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఈ అద్భుత అవకాశం యువతి, యువకులు సద్వినియోగ0 చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో అంతర్గాం ఎస్సై బి వెంకట్, పోలీస్ సిబ్బంది,యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు.



రేపల్లె, (జనం రిపోర్టర్ ): ఈ నెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి తరుపున బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు మరియు నియోజకవర్గ టిడిపి నాయకుడు అనగాని శివప్రసాద్ సారథ్యంలో గురువారం కూచినపూడి పంచాయితీలో ఓటు హక్కు ఉన్న పట్టభద్రులను ప్రతి ఇంటికి మరియు ప్రతి షాపుల వద్దకు వెళ్లి మీ అమూల్యమైన ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ టిడిపి నాయకుడు నల్లపాటి ఎల్లయ్య నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, మరియు ఎంపీటీసీ లు రామారావు, సురేంద్ర టిడిపి నాయకులు కేసనఎల్లారయ్యా మరియు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు... ఇసుక అక్రమ రవాణా సమర్థవంతంగా అరికట్టాలి....

## -రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్...




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 20. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణా ను నియంత్రించేందుకు సమర్థవంతంగా, చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. ఇందులో భాగంగానే పోలీస్ కమిషనర్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మంథని, ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఖమ్మం పల్లి, జిల్లాల పల్లి లోని ఇసుక తరలించే ఇసుక క్వారీ లను ఆకస్మికంగా సందర్శించారు. క్వారీ సందర్శించి ప్రధానంగా రవాణాదారులు ఇసుకను అక్రమంగా తరలించే మార్గాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికరులను ను అడిగి తెలుసుకున్నారు. వాహనాల వే బిల్స్, లోడ్ పరిమితి నీ పరిశీలించడం జరిగింది. ముఖ్యంగా అక్రమంగా ఇసుక తరలించే వారి సమాచారాన్ని అందుబాటులో వుంచుకోవడంతో పాటు వారి కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని సీపీ అధికారులకు సూచించారు. తనిఖీలు జరిపే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకోవాలని, ఇసుక తరలించే వాహనాలకు అనుమతి పత్రాలు ఉన్నాయో కూడా తప్పనిసరిగా పరిశీలించాలని, నిరంతరం ఇసుక రవాణా వాహనాలపై నిఘా పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి డా. చేతన ఐపిఎస్ , స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర, గోదావరిఖని ఎసిపి రమేష్, మంతిని సిఐ రాజు, ముత్తారం ఎస్ ఐ నరేష్ పాల్గొన్నారు.



# సాంకేతికత సమావేశానికి హాజరైనా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ.....

## దేశంలోని సాంకేతిక రంగ అభివృద్ధి, పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలపై చర్చ...




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 20. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ ఢిల్లీలో జరిగిన విజ్ఞానం, సాంకేతికత సమావేశానికి హాజరై, వివిధ మంత్రిత్వ శాఖల పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో దేశంలోని సాంకేతిక రంగ అభివృద్ధి, పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలపై చర్చించడంతో పాటు, భవిష్యత్తులో అమలు చేయాల్సిన ప్రణాళికలపై విశ్లేషణ జరిగింది.ఎంపీ వివిధ మంత్రిత్వ శాఖల అధికారులతో సమావేశమై, దేశంలోని కీలక రంగాల్లో పురోగతిని మెరుగుపరిచేందుకు సూచనలు అందించారు. ప్రత్యేకంగా, విజ్ఞానం మరియు సాంకేతికత ద్వారా ప్రాంతీయ అభివృద్ధిని వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలపై దృష్టి సారించారు.

# ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్



బాపట్ల జిల్లా :-(జనం రిపోర్టర్ ):ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ జిల్లా బ్రాంచ్ ప్రారంభోత్సవము విజయలక్ష్మి పురం లో ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ జిల్లా బ్రాంచ్ కార్యాలయాన్ని జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ గరికపాటి ప్రభాకర్ రావు గురువారము ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది అని, జిల్లాలో ఉన్న హెూటల్స్,రెస్టారెంట్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, కిరణా దుకాణాలు, మాంసంవి క్రియ దుకాణాలు, స్వీట్ షాపులు వారు శిక్షణ తీసుకొని సర్టిఫికేషన్ పొందాలని కోరారు. బిజినెస్ డెవలప్మెంట్ కస్టమర్లకు క్వాలిటీ మరియు హెల్త్ ఫుడ్ ఇవ్వగలిగే కెపాసిటీని పెంపొందించటమే ఫాస్టాక్ ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. జిల్లా అధికారి దేవరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం ఫుడ్ మేకర్ శిక్షణ తీసుకోవాలని కోరారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రణీత్ మాట్లాడుతూ ఫాస్టాక్ శిక్షణ పొందడం వలన ఆహార సంబంధిత వ్యాధులనుంచి మనుషులను కాపాడుకుంటూ, కల్తీ ఆహారాన్ని గుర్తించటం, శుభ్రత పరిశుభ్రత నైపుణ్యాన్ని తెలుసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ కలకండ ప్రవీణ్ కుమార్, బాపట్ల బ్రాంచ్ మేనేజర్ నవీన్, కిరణా అసోసియేషన్ సెక్రటరీ దిలీప్, ఫ్యాన్సీ అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాస్, రాధాకృష్ణ, నాగేశ్వరరావు, ముప్వ శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణలు నిరూపించడానికి బహిరంగ చర్చకు సిద్ధమా కౌశిక హరికి సవాల్....

## కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మహేష్...

## మీకు కళ్ళు కనిపించకపోతే కళ్లద్దాలు పెట్టుకొని చూడండి అభివృద్ధి కనిపిస్తది....

## మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 20. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో హాజరైన కాంగ్రెస్ పార్టీ ఒబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నామని, నిరాధారమైన ఆరోపణలు చేసి పార్టీలో ప్రజలలో ఉనికి తెచ్చుకోవాలని ప్రయత్నమే తప్ప మీరు మాట్లాడింది పూర్తిగా కూడా సత్యదూరం, దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది అని ఇసుక అక్రమ రవాణా, బూడిద అక్రమ రవాణా అడ్డుకున్న ఘనత రాజ్ ఠాకూర్ ది అని, అదేవిధంగా ఆర్ఎఫ్సిఎల్ ఉద్యోగుల ఉసురుబోసుకున్నది టిఆర్ఎస్ పార్టీ అని దమ్ముంటే మీరు చేసిన ఆరోపణలు నిరూపించడానికి బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఉరిమెట్ల రాజలింగం మాట్లాడుతూ.. మన ప్రాంతంలో రైతులకు సాగునీరు అందించాలని యుద్ధ ప్రాతిపదికన లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిచేసిన ఘనత రాజ్ ఠాగూర్ ది అని, నిరాదరమైన ఆరోపణలు చేస్తున్న కౌశిక హరి దమ్ముంటే నిరూపించడానికి స్థానిక అంబేద్కర్ చౌరస్తాకు రావాలని, అంతే తప్ప ఇష్టం వచ్చినట్టుగా ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ ,మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం,అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమాన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వాయిస్ ఛైర్మెన్ మడ్డి తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్, రెండు మండలాల కోఆర్డినేటర్ గాదె సుధాకర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్, బీసీ సెల్ అధ్యక్షుడు బరపటి శ్రీనివాస్, మాజీ సర్పంచులు కనకయ్య,వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు రామ్మూర్తి గౌడ్, గోపాల్ యాదవ్ అంతర్గాం గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లపు స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు, బుజ్జిబాబు, అక్షయ్, ఊరేటి మహేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిమూర్తులు కలయిక లక్షలాది ఉద్యోగాల సృష్టికర్త నారా లోకేష్

## ముప్పలనేని శ్రీనివాసరావు, తనయుడు శేష సుమంత్ మర్యాద పూర్వక భేటీ



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు యువ పారిశ్రామికవేత్త ముప్పలనేని శేష సుమంత్ గురువారం నాడు రాజధాని అమరావతి లో ఆంధ్రప్రదేశ్ ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా వ్యక్తిగతంగా కలిసి ఆంధ్రప్రదేశ్ లో లక్షలాది ఉద్యోగాల కల్పన మరియు విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలె ధ్యేయంగా వారు చేస్తున్న కృషిని అభినందించినట్లు ముప్పలనేని ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారునారా లోకేష్ బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ పెద్దలు కీర్తిశేషులు ముప్పలనేని శేషగిరిరావు ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో బాపట్ల ఒకటిగా చేసిన కృషిని గుర్తు చేస్తూ ఇంజనీరింగ్ కాలేజీ విద్యకు ఆధునికతను జోడిస్తూ కాలేజీ ని అభివృద్ధి చేయవలసిందిగా దానికి ప్రభుత్వపరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు

# జయశంకర్ నగర్ లో పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి అనుమతి కోరుతూ

## ఏఐటియుసి ఆధ్వర్యంలో అర్జీ -2 జి ఎం కి వినతిపత్రం...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 20. రామగుండం టూ ఏరియా లోని జయశంకర్ నగర్, 8 ఇంక్లైన్ కాలనీ జయశంకర్ నగర్ లో ఉన్న పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి అనుమతి కోరుతూ..సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్ జి - 2 జనరల్ మేనేజర్ కి అధికారికంగా వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీ ప్రజలు, భక్తగణం, సభ్యులు గుడి పునర్నిర్మాణం అత్యవసరమని, సదరు ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చే విధంగా ఇది ఎంతో కీలకమని తెలియజేశారు. కాలనీ అభివృద్ధి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రణాళికకు సింగరేణి అధికారుల నుంచి అనుకూల స్పందన లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ అన్నారావు, బ్రాంచ్ సహయ కార్యదర్శులు, బి. శ్యామ్సన్, గంధం సాంబశివరావు, నాయకులు ఆవుల రవికుమార్ ,మహేందర్, టి. సాంబశివరావు, రాజ్ కుమార్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## నిడుబ్రోలు వైద్యశాలను సందర్శించిన వరల్డ్ బ్యాంకు ప్రతినిధులు



పొన్నూరు(జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలను గురువారం వరల్డ్ బ్యాంకు కన్సల్టెంట్స్ గణేష్, మొహీర్ అహమదేవ్ అప్మా దేవ్ సందర్శించారు. వైద్యశాల పరిసరాలను పరిశీలించి పేదలకు అందుతున్న వైద్య వివరాలను సూపరిండెంట్ డాక్టర్ ఫిరోజ్ ఖాన్, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కావలసిన మౌలిక వసతులపై వివరాలు సేకరించారు. కార్యక్రమంలో వైద్యశాల వైద్య బృందం పాల్గొన్నారు.

## గల్ఫ్ కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేసియ అందించాలి.

### ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్



కోరుట(జనం రిపోర్టర్ ): తెలంగాణ ప్రజల 60 ఏండ్ల త్యాగాల నిరీక్షణ ఫలించిన ఈ రోజు తెలంగాణ ఆత్మగౌరవ పతాక ఎర్రకోట మీద ఎగర వేసిన రోజు ఫిబ్రవరి 20, 2014 తెలంగాణ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిన రోజు పార్లమెంట్ ఆమోదం అని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజాగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా రాజాగౌడ్ మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర గల్ఫ్ దేశాల్లో ఉన్న 15 లక్షల కార్మికులదని అన్నారు. కాని తెలంగాణ కు చెందిన 2000 కు పైగ వివిధ గల్ఫ్ దేశాల్లో లో అమరులు అయిన మన కార్మికుల గురించి తెలియదా అని ప్రజా ప్రతినిధులను రాజాగౌడ్ ప్రశ్నించాడు. ఏ ఒక్కరికి ఒక్క రూపాయి కూడా ఆర్థిక సాయం చేసిన పాపనపోలేదు. గత ప్రభుత్వాలు, ఇప్పటి ప్రభుత్వం అధికారికంగా ఇచ్చిన మాటప్రకారం గల్ఫ్ లో అమరులైన కార్మికులకూ గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేసి, 5 లక్షల ఎక్స్‌గ్రేసియ గల్ఫ్ కుటుంబాలకు అందిఛాలని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవ ఉత్సవాలు




వేటపాలెం ఫిబ్రవరి 19(జనం రీపోటర్ ) జిల్లా పరిషత్ హైస్కూల్, పందిళ్ళపల్లిలో ఘనంగా నిర్వహించినట్లు పందిళ్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మెడబలిమి. శేఖరరావు తెలిపారు. హిందీ భాషా ఉత్సవాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర "సమగ్ర శిక్ష" కార్యాలయం నందు 18 నుండి 21వ తేదీ వరకు, నాలుగు రోజులపాటు భాషా దినోత్సవ ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. ప్రధాన ఉద్దేశం పిల్లలలో చదవడం, రాయడం, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించడం. జిల్లా పరిషత్ హైస్కూల్, పందిళ్ళపల్లిలో హిందీ భాషా టీచర్స్ శంఖం. లలితా పరమేశ్వరి, బుద్ధి ప్రసన్నాంజనేయులు ఆధ్వర్యంలో "హిందీ భాషా దినోత్సవ ఉత్సవాలకు 6 నుండి 9వ తరగతి వరకు పిల్లలు పాల్గొని స్టోరీ టెల్లింగ్, గేయాలు, కవితలు, దోహాలు చక్కని అభినయం తో ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. 6వ ,9 వ తరగతి పిల్లలు యామిని, కోమలి, ఊహ శ్రీ, శాంత కుమారి, జస్మిత, షణ్ముఖేశ్వర్ హిందీలో దేశభక్తి, జాతీయ సమైక్యత, హిందీ భాష యొక్క గొప్పతనం గురించి అభినయం ద్వారా గీతాలు ఆలపించడం జరిగింది అన్ని తెలిపారు. తొమ్మిదవ తరగతి పిల్లలు తేజస్విని, బాంధవ్య, బిందు శ్రీలత వరుసగా మన దేశ అధికార భాష అయిన హిందీ భాష యొక్క గొప్పతనాన్ని గురించి గేయాల , కవితల, దోహాల ద్వారా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మెడబలిమి. శేఖరరావు మాట్లాడుతూ పిల్లలకు తరగతి గదులలో బోధన అభ్యసన ప్రక్రియలు చేపట్టడంతో పాటు, అప్పుడప్పుడు స్వేచ్ఛాయుత వాతావరణంలో, వారందరినీ



ఒకే చోట సమావేశపరిచి పండుగ వాతావరణాన్ని కల్పించినట్లయితే, నూతన ఉత్సాహంతో, ఒకరితో మరొకరు పోటీ పడుతూ, వారిలో దాగి ఉన్న వివిధ రకాల అంతర్గత శక్తులు, నైపుణ్యాలు వెలికితీయటానికి, వారి సమగ్ర మూర్తిమత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. హిందీ భాషా ఉపాధ్యాయురాలు శంఖం లలితా పరమేశ్వరి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరినీ ఏకం చేయడానికి ఎంతగానో హిందీ భాష దోహదపడిందని, ముఖ్యంగా దక్షిణ భారత ప్రజలు ఉన్నత చదువులకు, ఉద్యోగ నిర్వహణకు దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చినప్పుడు, పిల్లలందరూ హిందీ భాష పై పట్టు సాధించినట్లయితే, జీవితంలో స్థిరపడటంతో పాటు, భాషా భేదాలు తగ్గి, జాతీయ సమైక్యత పెరిగి, భాషలు వేరైనా, మన భావాలు ఒకటే, మనమంతా భారతీయులమనే సోదర భావం పెంపొందుతుందని అన్నారు. వివిధ ప్రదర్శనలు ఇచ్చిన పిల్లలకు 21వ తారీఖున బహుమతులు ఇవ్వబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు, ఆంగ్ల భాష ఉపాధ్యాయులు , గణిత, సైన్సు, సోషల్, వ్యాయామ ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీపీఐ పార్టీని బలోపేతము చేద్దాము డి.చిన్నప్పయాదవ్ సీపీఐ జిల్లాకార్యవర్గసభ్యులు



శింగనమల మండలము (జనం రిపోర్టర్ ):నాగులగుడ్డము సీపీఐ శాఖా జనరల్ బాడీ సమావేశము సీపీఐ మండలకార్యవర్గసభ్యులు మునిస్వామి అద్యక్షతన జరిగినది.ఈ సమావేశములో సీపీఐ జిల్లావర్గసభ్యులు డీ.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,పేదబడుగు బలహీన వర్గాలకోసము పేదల సంక్షేమము కోసము నిత్యము పోరుబాటు కోనసాగించడమే సీపీఐ లక్ష్యము పేదలకు అండగా భూమికోసము,భుక్తి కోసము పోరాటాలు చేసిన ఘన చరిత్ర కల్గిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ నిత్యము రేషన్ కార్డులసమస్యలపై ఉఫాదిహామి కార్మికుల సమస్యలపై గిట్టుబాటు కూలి కోసము,పనిదినాలు పెంపుకోసము, కార్మిక,కర్షకులకోసము, కార్మికహక్కుల కోసము పోరాటాములో ముందు ఉండి పోరుసల్పి హక్కులు సాదించడముజరిగింది.పేదలకోసము పోరాటము భారతకమ్యూనిస్టు పార్టీ సీపీఐ అద్వర్యంలో ఉద్యమాలు కోనసాగిస్తామని సీపీఐ జనరల్ బాడి సమావేశములో తేలియచేయడముజరిగింది.సీపీఐ గ్రామకమిటీ, శాఖాకార్యదర్శిబీరామలక్ష్మి, శాఖాసహయకార్యదర్శి బీమల్లక్క తోపాటు11మందితో కమిటీ వేయడముజరిగింది.ఈ కార్యక్రమములో రామలక్ష్మి,శీనా, పెద్దన్న,సరోజమ్మ, నాగమునెమ్మ,మల్లక్క,మంజుల నారాయణమ్మ చౌడశ్వరమ్మ,ఎర్రమ్మ ,ప్రమీలమ్మ,రాంమోహన్ తదితరులుపాల్గోనడమైనది.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శాశ్వత రహదారి ఏర్పాటు చేయాలి

### అధికారులకు స్థానిక ప్రజల విజ్ఞప్తి



నందలూరు, (జనం రిపోర్టర్ ): మండలంలోని పాటూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రి పాపయ్య గారి పల్లె గ్రామ సమీపంలోని కాసుల గుట్టపై వెలసిన లక్ష్మీ నరసింహా స్వామి ఆలయానికి శాశ్విత రహదారి ఏర్పాటు చేయాలని, పాటూరు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలే కాకుండా ఆలయాన్ని సందర్శించుకుంటున్న మండల వ్యాప్తంగా పలువురు భక్తులు కోరుకుంటున్నారు. కాసులు గుట్టపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయముతో పాటు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాదముద్రిక గుట్టపై వెలసినట్లు స్థానిక ప్రజల నమ్మకం మండల వ్యాప్తంగా ప్రజలే కాకుండా, ఇతర ప్రాంతాల నుండి కూడా స్వామివారి దర్శనానికి భక్తులు వస్తుంటారని, నందలూరు బస్టాండు నుండి పాటూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి లోని ఎర్రి పాపయ్య గారి పల్లె సమీపంలో వెటర్నరీ హాస్పిటల్ నుండి కాసుల గుట్టకు శాశ్వత రోడ్డు నిర్మాణానికి అక్కడ ఉన్న 40 సెంట్లు పైగా ప్రభుత్వ స్థలాన్ని గుర్తిస్తే రోడ్డు వేసేందుకు అనుకూలంగా ఉంటుందని స్థానిక ప్రజలు అంటున్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం మారుమూల గ్రామాలలో సైతం రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నారని, ప్రభుత్వ స్థలాన్ని గుర్తించడంలో అలసత్వం వహించకుండా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపడితే రోడ్డు నిర్మాణం జరిగితే ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించిన వారు అవుతారని, రోడ్డు సరిగా లేకపోవడం వల్ల వర్షాకాలంలో నీటితో బుదదమయిమై భక్తులు, స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి రోడ్డు వేసేందుకు కృషి చేయాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేసుకుంటున్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న ఆలయానికి ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని రహదారి నిర్మించి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

## బైక్ ర్యాలీ విజయవంతయి బిజెపి రాష్ట్ర నాయకులు పోతురాజు మస్తానయ్య



నందలూరు,(జనం రిపోర్టర్ ):మండలంలో బుధవారం నాడు నిర్వహించిన బైక్ ర్యాలీ విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బిజెపి రాష్ట్ర నాయకులు పోతురాజు మస్తానయ్య తెలిపారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మరాఠా యోధుడు చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బుధవారం నిర్వహించిన బైక్ ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి హిందువుకి మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు కార్యకర్తలకు విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ ధన్యవాదాలు తెలిపారు. మరాఠా యోధుడు, భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగా మారమ్మ దేవాలయం నుండి బస్టాండు కూడలి వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో పార్టీలకు అతీతంగా హిందువులు ర్యాలీలో పాల్గొని దేశభక్తిని, ఐక్యతను చాటుకున్నారని అన్నారు. ఈ ర్యాలీలో పాల్గొన్న బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ కుమార్ ,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు గారు,జనసేన పార్లమెంటరీ పరిశీలకుడు యల్లటూరు శ్రీనివాసరాజు, , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతుకుంట రమేష్ నాయుడు, మాజీ జెడ్పిటిసి సభ్యుడు వెల్లటూరు శివరామరాజు మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి మండల అధ్యక్షుడు మధు, బిజెపి నాయకులు హిమగిరినాథ్ యాదవ్, బాలాంజనేయులు, జయ కుమార్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు చుక్క శ్రీనివాసులు, మాజీ బిజెపి మండల అధ్యక్షుడు ఆంద్ర శివారెడ్డి, తెలుగుదేశం నాయకులు,గంగాధర్,సురేష్,వెంకటయ్య, కుర్ర మనీ యాదవ్,వాసు జన సేన తదితరులు పాల్గొన్నారు.

## బిఐఎస్ సంస్థ ద్వారా స్టడీ టూర్ కి 30 మంది విద్యార్థులు

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ వెల్లడి



రాజవొమ్మంగి(జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులను బిఐఎస్ సంస్థ వారు ఏర్పాటు చేసిన స్టడీ టూర్లో భాగంగా గురువారం అనకాపల్లి జిల్లా,తాళ్లపాలెం గ్రామంలోని రామ్ కో సిమెంట్ ఫ్యాక్టరీ సందర్శనార్థం పంపించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ తెలిపారు విద్యార్థుల వెంట ఇద్దరు ఉపాధ్యాయులు వెళ్ళారని,ఫ్యాక్టరీలో తయారీ ఉత్పత్తులు,నాణ్యత ప్రమాణాలు తెలుసుకోవడం తదితర అంశాలపై స్టడీ టూర్లో భాగమని ఆయన తెలిపారు

## లొదొడ్డి బేస్ క్యాంపును డిఎఫ్ఓ ఆకస్మికంగా తనిఖీ



రాజవొమ్మంగి ,ఫిబ్రవరి 20 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని అటవీ శాఖ అధికారి డిఎఫ్ఓ రవీంద్ర దానా సామాజిక తనిఖీల్లో భాగంగా గురువారం ఆకస్మికంగా లొదొడ్డి బేస్ క్యాంపు,టేకు ప్లాంటేషన్ ప్రాంతాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అటవీ ప్రాంతంలో రాయి,ఇసుక,గ్రావెల్,ప్లాంటేషన్స్ లో టేకు చెట్లు తదితరవి తరలించినా అడవి జంతువులను వేటాడినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు అనంతరం ఉర్లాకలపాడు,పాపంపేట నర్సరీలు సందర్శించి సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట రేంజ్ ఆఫీసర్ ఉషారాణి,సెక్షన్ ఆఫీసర్ సుబ్బాయమ్మ,బాలాజీ,అర్జున్,బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు ఉన్నారు

## రాష్ట్ర ముఖ్య మంత్రి కొడంగల్ నియోజకవర్గం దుద్యాల్ మండలం పోలేపల్లి ఎల్లమ్మ జాతర కు రానున్న నేపథ్యంలో ఏర్పాట్ల ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): వికారాబాద్ జిల్లా పరిధిలోని దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామం లో ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభం అయ్యో పోలే పల్లి ఎల్లమ్మ దేవస్థానం జాతరకు రాష్ట్ర ముఖ్య మంత్రి వస్తున్న సందర్బంగా విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు.ఈ సందర్బంగా హెలి ప్యాడ్, మరియు త్రాగునీరు, స్నానాల గదులు,తాత్కాలిక మరుగుదొడ్లు, కంట్రోల్ రూమ్, నాలుగు ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లు, వైద్య సౌకర్యాలు, అన్నింటిని పరిశీలించారు..జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షణ చేపడుతుందన్నారు.జిల్లా ఎస్.పి. నారాయణ రెడ్డి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ట్రైని కలెక్టర్ ఉమహారతి, కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి లతో



కలిసి సంబంధిత అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...తేదీ:21-2-2025 శుక్రవారం నాడు రాష్ట్ర ముఖ్య మంత్రి రానున్న నేపథ్యంలో పూర్తి స్థాయి లో ఏర్పాట్లు చేశామన్నారు.వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నందున జాతరకు వచ్చే సుమారు లక్షకు పైగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు..నిరంతర విద్యుత్ సరఫరా కోసం నాలుగు అదనపు ట్రాన్స్ఫర్మర్లు, లైట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వైద్య శిబిరాలు ఏర్పాటు చేశా మని, అత్యవసరమయ్యే మందులు అందుబాటులో ఉంటాయి, డాక్టర్లు, వైద్య సిబ్బంది భక్తులకు నిరంతరం సేవలందిస్తూ 24 గంటలు అందుబాటులో ఉంటారన్నారు.శానిటేషన్ విస్తృతంగా చేపట్టి బ్లీచింగ్ చేయించామని అన్నారు.జాతరకు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు త్రాగునీరు, మొబైల్ టై లెట్స్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ముందు జాగ్రత్త గా ఫైర్ ఇంజన్ ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.జాతర నిర్వహిస్తున్న వారం రోజులు ఆలయం విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా కనిపించేందుకు, ఆలయ ప్రాంగణమంతా లైట్లు ఏర్పాటు చేయాలన్నారు జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు. హెలిప్యాడ్, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు.కలెక్టర్ గారితో పాటు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ట్రైని కలెక్టర్ ఉమహారతి, కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, దేవాలయం ఇ ఓ రాజేందర్ రెడ్డి, చైర్మన్ జయరాములు, డి పి ఓ జయసుధ ఎలక్ట్రిసిటీ ఎస్ ఇ లీలావతి ,ఆర్ అండ్ బి, సంబంధిత అధికారులు ఉన్నారు.

## కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించండి. ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్



రాజవొమ్మంగి,రంపచోడవరం ఫిబ్రవరి 20 జనం రిపోర్టర్:ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి,మాజీ శాసనసభ్యులు చిన్నం బాబురమేష్ ఆధ్వర్యంలో గురువారం రంపచోడవరం మండల కేంద్రంలో జీవీవీకే స్కూల్,ఎంపిడిఓ కార్యాలయం,వైటీసీ ప్రాంతాల్లో ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శిరీష దేవి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన వారిని కలిసి ఎన్డీఏ కూటమి ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖరంని ఈనెల 27 న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ మొదటి ప్రాధాన్యత ఓటును ఒకటి పై వేసి గెలిపించాలని కోరారు.బాబు రమేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అనతి కాలంలోనే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని అందరు కూడా అభివృద్ధిని చూసి రాజశేఖరంని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో రంపచోడవరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు,పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్,అడబాల బాపిరాజు,నిరంజనీ దేవి,సింహాచలం,సలాది బాపిరాజు,జనసేన పార్టీ మండల అధ్యక్షులు పాపోలు శ్రీనివాస్ రావు,బుల్లి కొండలు దొర,పండా బాబీ, చోటు,సురేష్,అచ్చి బాబు,గణపతి,జనార్ధన్, మైనారిటీ నాయకులు ఇబ్రహీం,పెంటమ్మ,కారు లక్ష్మి, సత్యవతి,రమణ,చవలం బాపిరాజు,సూర్య నారాయణ రాజు,కన్నారం నాగు,ఆదిరెడ్డి,మీరా తదితరులు పాల్గొన్నారు

## వెంకటేష్ మృతి పట్ల సంతాపం తెలియచేసిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు .



బాపట్ల జిల్లా :(జనం రిపోర్టర్ ):దేశ సేవలో మరువలేని త్యాగంతో నేను సైతం అంటూ ముందుకెళ్లి అసువులు బాసిన పిట్టల వాని పాలెం గౌడ పాలెం కు చెందిన సైనికుడు పరిశా వెంకటేష్ అమరుడుగా నిలిచారని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. చిన్న వయసులోనే దేశ సేవలో అంకితమై పనిచేయటం గర్వ కారణమని తెలిపారు. రాజస్థాన్ లో బాధ్యతలు నిర్వర్తిస్తూ విధి నిర్వహణలో అనుకోని సంఘటనలో మృత్యువాత పడటం బాధ కలిగిస్తుందన్నారు. వెంకటేష్ సోదరుడు కూడా సైన్యంలో పనిచేస్తూ ఆ కుటుంబం సేవకు పునరంకితమై పనిచేస్తుందని తెలిపారు. మంచి భవిష్యత్తు ఉన్న వెంకటేష్ ను కోల్పోవడం విచారకరమన్నారు. వెంకటేష్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఆ కుటుంబానికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

## జగన్ హయాంలో
## రైతు ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానంలో ఉందిలి




పెదకాకాని(జనం రిపోర్టర్ ):గుంటూరు మిర్చి రైతుల పరామర్శ బూటకపు నాటకంలి జగన్ హయాంలో రైతుల కన్నీళ్ళతో పంటలు తడిస్తే చంద్రన్న పాలనలో నీళ్ళతో తడుస్తున్నాయిటిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్‌లి :మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుంటూరు మిర్చి రైతుల పరామర్శ బూటకపు నాటకమని వైసిపిని పూర్తిగా ప్రజలు మరచిపోతారేమోనని భయంతో కిరాయికి జనాన్ని తరలించిన పబ్లిసిటీ స్టంట్ అని టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ తెలిపారు.జగన్ ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నప్పుడు నష్టపోయిన రైతులు గిట్టుబాటు ధర కోసం ఆర్తనాదాలు పెడితే కనీసం పట్టించుకోలేదని రైతు పరామర్శలు కూడా బురదలో చేయడానికి అసహ్యించుకుని కార్పెట్‌లతో సెట్టింగ్ వేయించుకుని ఆమడ దూరం నుంచి రైతులతో మాట్లాడిన సంఘటనలు గుర్తుపెట్టుకోవాలని జగన్ హయాంలో రైతు ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానంలో ఉందని అప్పటి కేంద్ర మంత్రి తోమర్ రాజ్యసభ సాక్షిగా సమాధానం చెప్పారని 2019-21 కాలంలో 1673 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారంటే వ్యవసాయ సంక్షోభం ఏ స్థాయిలో ఉందో రైతుల దుస్థితి ఏమిటో అర్థమవుతుందని కొర్రపాటి తెలిపారు.రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు పక్కదారి పట్టించి వైసిపి నేతలు అమ్ముకున్నారని మొక్క జొన్న కొనుగోలు వంటి కేంద్రాలలో వైసిపి ఎమ్మెల్యేలు కమీషన్‌లు వసూలు చేసి అమాయక పేద రైతులను దోచుకున్నారని.అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాని రైతులు వారి సమస్యలు జగన్ మోహన్ రెడ్డికి ఇప్పుడు కేవలం అధికారంలోకి మరలా రావడం కోసమే గుర్తుకొస్తున్నాయని ఎద్దేవా చేశారు.వాస్తవాలను కప్పిపుచ్చి వైఎస్ జగన్ పిల్లిని పులి అని ప్రచారం చేస్తుంటే వైసిపి నేతలు కూడా కనీస జ్ఞానం లేకుండా సిగ్గు లేకుండా వర్తాసు పలుకుతున్నారని అన్నారు.వైసిపి హయాంలో అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మిర్చి కి కేవలం 7 వేలు మాత్రమే ప్రకటించారని టిడిపి హయాంలో రైతుల అభివృద్ధికి గిట్టుబాటు ధర కల్పించడానికి కృషి చేస్తుంటే ఓర్వలేక అక్కసుతో కూటమిపై ప్రణాళికా బద్ధంగా జగన్ మోహన్ రెడ్డి వైసిపి నేతలు బురదజల్లుతున్నారని.జగన్ మరలా అధికారంలోకి వస్తే రాష్ట్రంలో రైతులు ఉండరు భారతదేశ చిత్రపటంలో ఆంధ్రప్రదేశ్ ఉండదని రాష్ట్ర ప్రజలందరికీ ఒక గట్టి నమ్మకం ఉందని తెలిపారు.నూతన మిర్చి యార్డు నిర్మాణానికి కూడా చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తుందని వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సబ్సిడీపై అధునాతన పరికరాలు మరియు ప్రత్యేక రాయితీలు కూడా కల్పిస్తూ రైతులకు అండగా నిలబడుతుందని కొర్రపాటి సురేష్ తెలిపారు.

## గ్రామ కంఠం స్థలం ఆక్రమణ
## న్యాయం చేయాలంటూ గ్రామస్తులు ఆవేదన



నందలూరు, (జనం రిపోర్టర్ ):మండలంలోని నూకినేని పల్లె గ్రామ పంచాయితీ లోని గ్రామ కంటాన్ని ఆక్రమించుకుని ఆన్లైన్లో ఎక్కించుకున్నారని కుంపిని పురం గ్రామస్తులు ఆవేదన వ్యక్త పరిచారు.దాదాపు 40 సంవత్సరాలుగా ఆ స్థలంలో వివిధ కులాల వారము జీవిస్తున్నామని, నేడు కొంతమంది వచ్చి ఆ స్థలం మాది అని, మా పేరుతో రిజిస్టర్ అయిందని, ఖాళీ చేయాలని మమ్మల్ని బెదిరిస్తున్నారని, ఈ సందర్భంగా కుంపిణీపురం గ్రామస్తులు మాట్లాడుతూ మండలంలోని నూకినేని పల్లె గ్రామపంచాయతీ సర్వేనెంబర్ 66/13 లో ఒక ఎకరా 60 సెంట్లు గ్రామ కంఠం స్థలం ఉందని అన్నారు. అందులో దాదాపు 20 నివాస గృహాలు తో పాటు కొన్ని పాడుబడిన ఇండ్లు, ప్రభుత్వ రోడ్డు, చేతి బోరు ఉన్నాయని అన్నారు. గతంలో ఆ స్థలంలోనే కుమ్మరి వారు కుండలు చేసుకుని అమ్మేవారిని తెలిపారు. ప్రభుత్వ రికార్డులలో గ్రామ కంఠం గా ఉన్న స్థలాన్ని కొంతమంది వ్యక్తులు తప్పుడు రికార్డులను సృష్టించి, రెవిన్యూ వారిని మోసగించి వారి పేరుతో ఆన్లైన్ చేసుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం గత ఏడాది డిసెంబర్ నెలలో ఆ స్థలాన్ని రిజిస్టర్ చేసుకున్నారని అన్నారు. ఇప్పుడు వారు దౌర్జన్యంగా తాము నివసిస్తున్న స్థలాలలో జెసిబి లు పెట్టి చదును చేస్తూ తమను ఖాళీ చేయమని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వ అధికారులు తమపై దయవుంచి తమకు న్యాయం చేయాలని కోరారు.

## అన్న క్యాంటిన్ లో ఆహారాన్ని తిని రుచి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన బాపట్ల కమిషనర్



బాపట్ల జిల్లా :(జనం రిపోర్టర్ ):బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు ఈరోజు తెల్లవారుజాము నుండి మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు.చీలు రోడ్డు నందు పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టీనీ తనిఖీ చేసారు, పారిశుద్ధ్య కార్మికులతో నేరుగమాట్లాడుతూ గృహ యజమానుల వద్ద నుండి సేకరించే చెత్తను తడి చెత్త,పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తర్వాత మాత్రమే తీసుకోవాలన్నారు. రోడ్లను ప్రతిరోజు శుభ్రపరచాలన్నారు, వృద్ధి చెందకుండా డ్రైనేజీ పూడిక తీత పనులు చేయాలన్నారు.అలాగే నీటి సరఫరా విషయమై పటేల్ నగర్ ప్రజలను నేరుగ అడిగి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం తూఫాన్ నగర్ , మహాలక్ష్మి చెట్టు ప్రాంతాలను ఇంజనీరింగ్ సిబ్బంది తో కలిసి పరిశీలించి నీటి సరఫరా విషయమై పలు సూచనలు చేశారు. ఇంజనీరింగ్ సిబ్బందితో మాట్లాడుతూ దిగువ ప్రాంతాలకు ప్రతిరోజు టాంకర్ల ద్వారా నీటి సరఫరా తప్పక చేయాలన్నారు.అనంతరం సూర్యలంక రోడ్ లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. స్వయంగా ఆహారాన్ని తిని రుచి నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ క్యాంటీన్ పరిసరాలు ఎప్పుడు శుభ్రంగా ఉంచాలి అని స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని అన్నారు. అనంతరం జమ్ములపాలెం రోడ్ లోని మునిసిపల్ డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు బయో మైనింగ్ జరుగుతున్న తీరును పరిశీలించి అక్కడి ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. వారి వెంట అసిస్టెంట్ ఇంజనీర్ జి.ప్రసాద్ పురపాలక సిబ్బంది ఉన్నారు.

# బహుజన రాజు-
# సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్...



**శూద్రులు పైవర్ణాలైన, బ్రాహ్మణ , క్షత్రియ, వైశ్యులకు బానిసలుగా ఉండేవారు....**

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్...**

రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 20. శూద్రులకు ఆయుధం పట్టే హక్కు లేదన్న బ్రాహ్మణుల దురహంకారాన్ని చరిత్రలో తొలిసారి దిక్కరించి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన ధీశాలి సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ అని సమతా సైనిక దళ్ నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ 395వ. జయంతిని పురస్కరించుకొని సమతా సైనిక దళ్ ఎన్ టి పి సి పట్టణ కమిటీ సభ్యులతో కలిసి, చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. శూద్ర రాజు సామ్రాట్ చత్రపతి శివాజీ నిజమైన చరిత్రను వివరించారు.శివాజీ మహారాజ్ తండ్రి శూద్ర వర్గానికి చెందిన వ్యవసాయ కుటుంబం మరాఠా కున్బీ కులంకు చెందినవారని , తల్లి జిజియా మహార్ కులానికి చెందిన వారిని తెలిపారు. మహర్లు ఆనాడు సైన్యంలో యుద్ధ విద్యలో ఆరితేరిన వారు శివాజీ తల్లి జిజియా కూడా గొప్ప యుద్ద నీతి, రాజనీతి తెలిసిన మహిళ, లౌకిక విషయాలు వ్యవహారాలు నడపడంలో ధీరశాలి.జిజియా తనయుడు శివాజీని ప్రజాపాలకుడుగా తీర్చిదిద్దింది ఆమెనే, శివాజీకి చిన్నప్పటి నుంచే గొప్ప పాలకునిగా శిక్షణ ఇచ్చింది శివాజీని గొప్ప వ్యక్తిగా తీర్చిదిద్దుతూ తొలి గురువుగా శిక్షకురాలిగా జిజావు వివరించిన తీరు నేటి ఎందరో తల్లులకు ఆదర్శం.

### స్వతంత్ర మరాఠా రాజ్య స్థాపన

మరాఠాల్లో స్వతంత్ర రాజ్య కాంక్షలు లేకుండా బానిసలుగా సుమారు 18 సైనిక జాతులు ఉండేవి. ఈ జాతులు అన్ని పరాయి దేశ పాలకుల దగ్గర సర్దార్లుగా, చిన్న చిన్న సైనిక అధికారులుగా ఉండేవి. . ఈ సైనిక జాతులు ఆలోచన అనేది లేకుండా ఇతరుల కోసం తమలో తామర ఘర్షణ పడుతూ తమ కోసం కాకుండా ఇతరుల కోసం యుద్ధాలు చేస్తూ, మరాఠాలు రక్తపాతాన్ని సృష్టించేవారు. ఈ సైనికులు గొప్ప యోధులు అయితే ఇతరుల రాజ్యం కాంక్ష కోసం బానిసలుగా పనిచేసేవారు. ఈ తరుణంలో మాతా జిజావు తన తండ్రి లకోజి రావు తన భర్త సహజీరావు తన తనయుడు శివాజీ లను కూర్చోబెట్టి మరాఠాలో స్వతంత్ర రాజ్య స్థాపన చేయాలని హితబోధ చేసింది. బానిసలుగా బ్రతకడం కన్నా స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించి, ప్రజలకు మేలు చేయాలని ఆదేశించింది. దానికి అనుగుణంగా శివాజీ విదేశీ పాలకులకు వ్యతిరేకంగా యుద్ధంలో విజయం సాధించేలా స్ఫూర్తినిచ్చింది, మాతా జిజియా తనతనిడు శివాజీని గొప్ప పోరాట యోధునిగా తీర్చిదిద్దింది.

### మహారాష్ట్ర రాజకీయ పరిస్థితులు...

మహారాష్ట్ర రాజకీయ చిత్రపటం నాడు ఎలా ఉందంటే ప్రజలు నిత్యం దోపిడీకి గురవుతుండేవారు. మహారాష్ట్రలో ఉత్తరాన ముస్లిం పాలకులు మొగల్ చక్రవర్తులు ప్రారంభించారు మరొక ప్రక్కన దక్షిణ భాగాన కూడా ముస్లిం పాలకులు అదిల్సా కుదుబ్సా నిజాంసాలు పాలించేవారు. ఇది ఇలా ఉండగా బ్రాహ్మలు మరొక ప్రక్కన తమ రాజ్యాలను జమ్మూ కాశ్మీర్ నుండి మొదలుకొని ఉత్తర భాగంగా దక్షిణాది వరకు వ్యాపింప సాగారు. ఇలా దేశం అల్లకల్లోలంలో ఉంది. ప్రజలు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు ప్రజా సంక్షేమం గురించి ఏ పాలకులు పట్టించుకోకుండా ఉన్నారు. మహారాష్ట్ర రాజకీయ ఒక చిత్రం ఇలా ఉండగా విదేశీ ముస్లిం ఆక్రమణదారులు మరోవైపు దేశాన్ని తమ గుప్పెట్లోకి తెచ్చుకునేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు సాగించారు. బ్రాహ్మణులు ఈ ముస్లిం ఆక్రమణదారులకు అండగా నిలిచారు. ముస్లిం పాలకులతో వైవాహిక సంబంధాలు పెట్టుకుని రాజ్యంలో భాగస్వామ్యం పొందారు సామాన్య ప్రజలు ఇస్లాం మతం స్వీకరించారు,ఇలాంటి నేపథ్యంలో ఛత్రపతి శివాజీ ముస్లిం పాలకులను ఎదిరించి స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పారు ఔరంగజేబు సైన్యాన్ని ఎదిరించి తన తల్లి జిజావు సూచనలు పాటిస్తూ ప్రజారక్షకుడిగా కీర్తి ప్రతిష్టలు పొందారు.

### చత్రపతి శివాజీ పట్టాభిషేకం...

చత్రపతి శివాజీ శూద్ర కులం కావడంతో ఆనాటి బ్రాహ్మణులు ఆయనను చక్రవర్తిగా అంగీకరించలేదు. బ్రాహ్మణులు శివాజీ విషయంలో ఇలా అన్నారు ఛత్రపతి శివాజీ ఔరంగజేబును ఓడించిన గొప్ప సైనికుడిగా మేము ఒప్పుకుంటాం, అయితే అతను శూద్రుడైన కారణంగా మేము అతన్ని రాజుగా ఒప్పుకోలేం, అతన్ని చక్రవర్తిగా మేము పట్టాభిషేకం చేయలేం అంటే మంత్రివర్గం కోరిక మేరకు బ్రాహ్మణుల చేత పట్టాభిషేకం చేపిద్దామని పట్టాభిషేకం చేపించిన బ్రాహ్మణుడికి 1000 వరహాలు ఇస్తామని ప్రకటిస్తారు. ఒక కలకత్తా బ్రాహ్మణుడు తను పట్టాభిషేకం చేపిస్తానని వచ్చి అదే మనుధర్మం పద్ధతిలో శూద్రులు అంటరానివారుగా చూస్తూ తన ఎడమ కాలు బొటన వేలుతో నుదుటిపై తిలకం దిద్దబోగ చత్రపతి శివాజీ ఆగ్రహించి వెంటనే ఆ బ్రాహ్మణుడి తలను ఖండించి వరుణ వ్యవస్థను వ్యతిరేకించారు. చత్రపతి శివాజీ తన తల్లి జిజియాబాయి అడుగుజాడల్లో నడిచి, తల్లి నేర్పిన గుణాలతో రాజ్యంలో స్త్రీలపైన వివక్షత లేకుండా, అందరినీ సమానంగా చూస్తూ, కుల,మతపరమైన బేధాలు లేకుండా రాజ్యాన్ని పాలించారని తెలిపారుకొన్నాళ్ల తర్వాత మనువాద బ్రాహ్మణులు ముస్లింలతో జతకట్టి చత్రపతి శివాజీని చంపి, అతని చరిత్ర ఆనవాళ్లు లేకుండా చేయగా మహాత్మా జోతిరావు పూలే రాయఘడ్ లో ఉన్న శివాజీ సమాధిని కనుగొని, సత్య శోధక సమాజం ఆధ్వర్యంలో మొదటిసారిగా శివాజీ జయంతి ఉత్సవాలను జరిపించారు. మహాత్మా జోతిరావు పూలే 1869లో శివాజీ మహారాజ్ ను కీర్తిస్తూ ఆయనపైన పొవాద(మరాఠీ సాంప్రదాయ కీర్తన)కూడా రాశారు. తమ స్వార్థపు రాజకీయ స్వలాభం కోసం ఏ వర్గాలైతే కుట్రలు చేసి శివాజీను చంపారో ఇప్పుడు మళ్ళీ అదే శివాజీని తమకి అనుకూలంగా వ్రాసుకొని బహుజనులను రాజ్యానికి దూరం చేస్తున్నారని ఆరోపించారు. బహుజనులంతా ఛత్రపతి శివాజీ మహారాజ్ ,ఛత్రపతి సాహు మహారాజ్ ,మహాత్మా జోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ నాయకులు, సమతా ఫౌండేషన్ సభ్యులు దుర్గం ప్రమీల, ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కా గృహాల మరమ్మత్తులు ప్రభుత్వం వెంటనే చేపట్టాలి
# ప్రభుత్వము ఇచ్చిన పక్క గృహాల మనుగడ ప్రశ్నార్థకం



(పెదకాకాని)దుగ్గిరాల(జనం రిపోర్టర్ ):పేదల మనుగడపై మరణ శాసనం లిఖిస్తున్న కొన్ని దశాబ్దాల క్రితం ప్రభుత్వ పథకం కింద నిర్మించుకున్న శాశ్వతం/ పక్కా గృహాల మరమ్మత్తులు ప్రభుత్వం వెంటనే చేపట్టాలి.పేదలకు "అంబేద్కర్ రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు కు రక్షణ కల్పించాలి"పేదరికం / ఆర్థిక బలహీనత వలన స్వయంగా మరమ్మత్తులు చేసుకోలేకపోతున్న ప్రజలు గృహాల స్లాబులకు పగుళ్ళు వచ్చి / రంధ్రాలు ఏర్పడి ప్రజలపై పడుట వలన గోడలకు పగుళ్ళు వచ్చి ప్రమాదాల బారిన పడుతున్న పేదలు పేదలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న దశాబ్దాల క్రితం ప్రభుత్వ పథకం క్రింద నిర్మించుకున్న పక్కా గృహాల పరిస్థితి అటు మరమ్మతులు చేసుకునే స్తోమత లేక ఇటు మరలా ప్రభుత్వ పథకం క్రింద మరలా శాశ్వత గృహాలు నిర్మించుకునే అర్హత లేక దిన దిన గండంతో అల్లాడి పోతున్న పేద జనంముఖ్యమంత్రి వెంటనే పేదల మనుగడకు ప్రమాద ఘంటికలు మోగిస్తున్న సదరు గృహాల మరమ్మత్తులు చేయించి పేద కుటుంబాల రక్షణ సామాజిక భద్రత కల్పించి జీవించే హక్కులను పునరుద్ధరించాలి ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ , న్యాయవాది చిలువూరు నాగ రాజు విజ్ఞప్తి కేదర్ మహిళలతో కలిసి ఆంధ్ర ప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ కు వినతి పత్రం సమర్పణ .ఆంధ్ర ప్రదేశ్ లో మాదిగ సామాజిక వర్గంతో పాటు మిగిలిన సామాజిక వర్గాల పేద ప్రజలు ప్రభుత్వ పథకం కొన్ని దశాబ్దాల కింద నిర్మించుకున్న శాశ్వత / పక్కా గృహాలు తీవ్రమైన ) నివాసయోగ్యం కానీ మరమ్మత్తులకు గురియగుట వలన పేదల మనుగడపై మరణ శాసనం లిఖిస్తుందడం తీవ్రమైన బాధను %ఠ% మనో వేదనను కలిగిస్తున్నది అని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగ రాజు ఆవేదనను వ్యక్తం చేశారు. సదరు గృహాలకు సంబంధించిన స్లాబు గోడలు మరమ్మత్తులకు గురి కావడం వలన సదరు గృహాలు అవాసయోగ్యం కాకపోవడం పేద ప్రజల మనుగడపై ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయనీ ఆర్థికంగా సామాజికంగా బలహీనులు అయిన పేద ప్రజలు స్వయంగా వారి గృహాలకు మరమ్మత్తులు చేసుకోలేక దిన దిన గండంగా సదరు గృహాలలో బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఎప్పుడే స్లాబు గోడ విరిగి మీద పడి తమకు కుటుంబానికి పిల్లలకు ప్రమాదం సంభవిస్తుందో అని పేదలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్ర బాబు దశాబ్దాల కిందట నిర్మించిన పక్కా/ శాశ్వత గృహాల మరమ్మత్తులు ప్రభుత్వమే ఉచితంగా చేయించి సదరు గృహాలను ఆవాస యోగ్యంగా మలచడం ద్వారా సదరు గృహాల్లో నివసించే పేద ప్రజలకు అవాస రక్షణసామాజిక భద్రత కల్పించాలన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ప్రసాదించిన జీవించేచక్కును పునరుద్ధరించాలికొన్ని దశాబ్దాల క్రితం ప్రభుత్వ పథకం కింద నిర్మించుకున్న పక్కా గృహాలకు మరమ్మత్తులు చేయించుకోలేక మరియు మరల ప్రభుత్వ పథకం కింద నూతన పక్కా/ శాశ్వత నిర్మించుకునే అర్హత లేక / ప్రభుత్వ నియమ నిబంధనలు వర్తించక పేద ప్రజల మనుగడ ప్రశ్నార్థకమై పిల్లా పాపలు తల్లులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అంబేద్కర్ రాజ్యాంగ ప్రసాదించిన జీవించే హక్కును కోల్పోతున్నారు. వర్షాకాలంలో అయితే వీరి బాధలు వర్ణణాతీతం. పగలూ మెలకువతో కాపలా %ఠ% నిద్రలేని రాత్రులు గడపవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ గౌ ఉండవల్లి శ్రీదేవిని కలిసి సమస్యను పరిష్కరించాలని పేదలు కనీసం నివసించడానికి రక్షణాత్మక గూడు ఏర్పాటు చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తూ మహిళలతో కలిసి వినతి పత్రం సమర్పించడమైనది. స్పందించిన శ్రీదేవి నివాసయోగ్యం లేని గృహాలలో పేదలు పడుతున్న బాధలు తనను కలచివేసిందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించుటకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మహిళా సాధికారత ఆర్థిక స్వావలంబన కొరకు రుణాలు మంజూరు చేయండి ... చిలువూరు గ్రామ పేద మహిళల విజ్ఞప్తిగుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలం, చిలువూరు గ్రామం మాదిగ సామాజిక వర్గానికి చెందిన రోజువారి కూలీ చేసుకునే సుమారు వంద మంది మహిళలు మాదిగ కార్పొరేషన్ చైర్మన్ గా. శ్రీమతి ఉండవల్లి శ్రీదేవిని కలిసి తమకు సబ్సిడి రుణాలు మంజూరు చేసివ్వమ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు. పేద మహిళలకు సబ్సిడీ పారిశ్రామిక రుణాలుబమంజూరు చేసి మహిళా సాధికారత మరియు స్త్రీ స్వావలంబన తోడ్పడవలసినదిగా ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగ రాజు మాదిగ విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా వినతి పత్రం సమర్పించారు. అర్హులైన అందరికీ రుణాలు మంజూరు చేస్తానని శ్రీదేవి హామి ఇచ్చారు. ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగ రాజు మాదిగ, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ స్టేట్ లీడర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నలుకూర్తి కోటేశ్వర రావు మాదిగ, గుంటూరు జిల్లా నాయకులు కసుకుర్తి నవీన్ మాదిగ, కుక్కమల్ల శేఖర్ మాదిగ, కనపాల బాజి మాదిగ , కోడూరి అరవింద్ మాదిగ, మల్లవరపు రాహేలు, నన్నేపాగ జ్యోతి, శృంగారపస్తి సుస్మిత, కొండూరు కీర్తి, చిలువూరు జోస్మీను, చిలువూరు అన్నపూర్ణ, ఆళ్ళ హారిక, నన్నేపాగ ప్రాణమ్మ, శృంగారపాటి అమర జ్యోతి, చిలువూరు రజినీ లతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.ఉద్యమ నమస్సులతో.....చిలువూరు. నాగ రాజు మాదిగ

# కబడ్డీ క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ చేసిన సింగాపురం మాజీ సర్పంచ్ లచ్చయ్య



రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్ ): వికారాబాద్ జిల్లా కేంద్రంలో 34వ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడా పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కాబట్టి అసోసియేషన్ తరపున శంకర్‌పల్లి మున్సిపాల్టీ సింగాపురం వార్డుకు చెందిన మాజీ సర్పంచ్ లచ్చయ్య కుమారుడు ప్రతాప్, పార్టీ గ్రామ మాజీ సర్పంచ్ మున్నూరు లక్ష్మణ్ లు కలిసి గురువారం సంగారెడ్డి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న



క్రీడాకారులకు జెర్సీ టీ షర్టులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలన్నారు. క్రీడాకారులు కబడ్డీ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎర్రోళ్ల శివకుమార్, రుద్రారం శ్రీధర్, చాకలి నరసింహ, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా అధ్యక్షులు ముక్తార్ జానీ, ఆర్గనైజ్ సెక్రటరీ శివయ్య, క్రీడాకారులు నారాయణ, నవీన్, సురేష్, గౌతమ్, సంతోష్, సందీప్, అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్థానికంగా ఉండి పనిచేసే నరేందర్ రెడ్డికి పట్టంకట్టండి

## బీజేపీది నియంతృత్వ పాలనబీసీ గణన సాహసోపేత నిర్ణయంమంత్రి వర్యులు దనసరి సీతక్క



జన్నారం,(జనం రిపోర్టర్ ):కేంద్రంలో బిజెపి నియంతృత్వ పాలన కొనసాగుతుందని బడ్జెట్లో తెలంగాణకుతీవ్ర అన్యాయం చేసిందని అదిలాబాద్ ఇన్చార్జి మంత్రివర్యులు దానసరి సీతక్క స్పష్టం చేశారు.. గురువారం ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారంలో పట్టభద్రులు, కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావేత్త అయిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు తో కలసి నియోజకవర్గ అభివృద్ధికి జోడెద్దుల పనిచేస్తున్నారని.. వెల్లడించారు.. ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో ఓటరును కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ గత 10 ఏళ్లుగా కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అరాచకాలను వివరిస్తూ ముందుకెళ్లాలని సూచించారు.. 2014లో గ్యాస్ సిలిండర్ ను 1200 చేశారని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1200 ఉన్న సిలిండర్ను 500 కు తగ్గించిందని



గుర్తు చేశారు.. అదిలాబాద్ ఎంపీగా గెలిచిన బిజెపి అభ్యర్థి ఈ ప్రాంతం అభివృద్ధికి నిధులు తీసుకురాలేదని.. విమర్శించారు. బిజెపి ప్రభుత్వానికి మనుషుల కంటే ఎక్కువ జంతువుల మీదనే ప్రేమ ఉందని ఫారెస్ట్ యాక్ట్ సడలించాలని పేర్కొన్నారు.. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు నిధుల విడుదలలో తీవ్ర అన్యాయం చేసిందని తెలంగాణ అభివృద్ధికి కొట్లాడాల్సిన ఎంపీలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.. రాహుల్ గాంధీ అండతో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బీసీ కులగణన సమర్థవంతంగా నిర్వహించిందని.. రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బిజెపి బిఆర్ఎస్ పార్టీలో బీసీ కుల గణన తప్పులతడుక అనీ విమర్శిస్తున్నాయని అన్నారు.. ఈటల రాజేందర్ మాత్రం కేంద్రం లో బీసీ కులగణన చేసుడు వీలుకాదని మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం నంది రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55,000 ఉద్యోగాలు ఇచ్చి యువతకు భరోసా ఇచ్చిందని మరో నాలుగేళ్లలో రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు.. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పనిచేసే వారికే పట్టం కట్టాలని ఎమ్మెల్సీ ఎన్నికలకు మరో ఐదు రోజులు మాత్రమే సమయం ఉందని ప్రతి కార్యకర్తఎమ్మెల్సీ గెలుపులో పాలుపంచుకోవాలని సూచించారు..

**కాంగ్రెస్ తోనే పట్టబద్రుల సంక్షేమం**

**స్థానికంగా ఉండి సేవ చేస్తాలి**

**కాంగ్రెస్ ఎమ్మెల్సి అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికార పార్టీతోనే ఉద్యోగం పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని పుట్ట బద్దుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు... గురువారం ఖానాపూర్ నియోజకవర్గం జన్నారంలో పట్టభద్రుల, ఆత్మీయ సమ్మేళనం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 జరిగే పుట్టపర్తిలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే స్థానికంగా ఉండి సేవ చూస్తానని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. రేవంత్ ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజా ప్రభుత్వంలో ప్రశ్నించే గొంతులకు స్థానం లేదని ప్రతి సమస్యను పరిష్కరించే సమర్థవంతమైన నాయకులు ఉన్నారని అధికార కాంగ్రెస్ తోనే సమస్యలు పరిష్కారం అవుతాయని వెల్లడించారు.. లేకేజీలు, ప్యాకేజీ లు లేకుండా సమర్థవంతంగా ఉద్యోగాలు మరియు పదోన్నతులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.. తనతో పనిలో పోటీ పడాలని ఓడిపోతున్నామని తెలిసి సోషల్ మీడియాలో విజయప్రచారం చేస్తున్నారని కొత్తగా చేయవలసిన అభ్యర్థులకు నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.

# ప్లాస్టిక్ ను మహమ్మారిని తరిమికొట్టండి ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కమీషనర్ జి.రఘునాథ రెడ్డి



బాపట్ల జిల్లా :-(జనం రిపోర్టర్ ): బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని ప్లాస్టిక్ ను అధికంగా ఉపయోగించే ఫాన్సీ దుకాణాలు,హోటల్స్,రెస్టారెంట్లు, బేకరీ ల పై మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి ఆదేశాల ప్రకారం శానిటరీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు తనిఖీలు చేసి ప్లాస్టిక్ నివారణపై దుకాణ యజమానులకు అవగాహన కల్పించారు.ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కల్పిస్తూ దుకాణాల నందు గుడ్డ సంచులను ఉపయోగించాలని యజమానులకు సూచించారు.పట్టణ ప్రజలు కూడా ప్లాస్టిక్ సంచులను స్వచందంగా నిషేధించి గుడ్డ సంచులను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్రజలను కోరారు.ఈ తనిఖీలలో సచివాలయ సిబ్బంది కూడా ఉన్నారు.

# తెలంగాణ మహిళా కాంగ్రెస్ దేశంలోనే టాప్: రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు

సంబరాల్లో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్



రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్ ):రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు లక్షకు పైగా రావడం, దేశంలోనే సభ్యత్వాలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ మొదటి స్థానంలో నిలిచిందని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు అన్నారు. ఈ నేపథ్యంలో గురువారం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో సంబరాలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సునీత రావు మాట్లాడుతూ దేశంలోనే సభ్యత్వాలో అగ్రగామిగా తెలంగాణ మహిళా కాంగ్రెస్ నిలిచిందని తెలిపారు.ఇది తన విజయం కాదని, సభ్యత్వాలు చేసిన ప్రతి ఒక్క అక్క, చెల్లెల విజయమని చెప్పారు. ఈ మెంబర్షిప్ ల వెనుక అందరి కష్టం ఉందన్నారు. నేడు అన్ని రాష్ట్రాల కంటే పై స్థానంలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ నిలబడిందని హర్షం వ్యక్తం చేశారు. ఇక లక్ష సభ్యత్వాలు దాటిన సందర్భంగా సంబరాలు అంబరాన్ని అంటే విధంగా డప్పు వాయిద్యాలతో, బాణాసంచా కాల్చి, నృత్యాలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలపాటి గెలుపుకు కృషి చేయాలి: దేవినేని



పొన్నూరు (జనం రిపోర్టర్ ):జరగబోయే కృష్ణ గుంటూరు నియోజకవర్గం పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ పొన్నూరు నియోజకవర్గ కార్యాలయంలో గురువారం పొన్నూరు మండల పరిధిలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులతో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పిలుపుమేరకు పొన్నూరు మండలంలోని 29 గ్రామాల క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని బలపరచటం జరిగిందని, ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని , భారీ మెజార్టీతో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, పొన్నూరు నియోజకవర్గ ఎలక్షన్ పోల్ మేనేజ్మెంట్ కో ఆర్డినేటర్ మాదాల వెంకటేశ్వరరావు, గుంటూరు పార్లమెంట్ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బోర్రు రామారావు, పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, గనిపిశెట్టి రామకృష్ణ, యూనిట్ ఇన్చార్జిలు, నాయకులు పాల్గొన్నారు.

# : ఆదివాసీలకు అందని ద్రాక్షగ వైద్యం



కుక్కునూరు (జనం రిపోర్టర్ ): కుక్కునూరు మండల ఏజెన్సీలో ఆదివాసీలకు వైద్యం అందని ద్రాక్షలా మారిందని సిపిఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి, వెంకటాచారి ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని బండా రిగూడెం గ్రామానికి చెందిన ముచికి. దేవమ్మ (45) అనారోగ్య సమస్యతో బాధపడుతూ రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగు రోజుల క్రితం మృతి



చెందింది,దేవమ్మ అనారోగ్యానికి గురైవడంతో తొలుత భద్రాచలం తరలించారు. అక్కడ నుంచి చింతూరు,రంపచోడవరం అక్కడ నుంచి రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా మారడటంతో అక్కడ మృతి చెందింది. మృతదేహం స్వగ్రామం తరలించడానికి కుటుంబ సభ్యుల వద్ద చిల్లిగవ్వ లేకపోవడంతో వెంకటాచారి చొరవ తీసుకుని మృతదేహం స్వగ్రామం తరలించేలా ఏర్పాట్లు చేశారు. గురువారం సాయంత్రం మహా ప్రస్థానం వ్యానులో వెంకటాపురం గ్రామం సమీపంలోకి మృతదేహం తీసుకొచ్చారు.కాగా బండారిగూడెం గ్రామానికి రహదారి లేకపోవడంతో మృతదేహాన్ని డోలిలో మూడు కిలోమీటర్ల మేర తరలించి కుటుంబ సభ్యులు స్వగ్రామం చేర్చారు.కాగా సిపిఐ కుక్కునూరు మండల సమితి తరుపున పార్టీ శ్రేణులు మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రజా ఉద్యమాలే ఆయన బలం.

## ప్రజా సమస్యలపై పోరాటమే

## నా ఆయుధం : పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్. లక్ష్మణరావు గారు.



గుంటూరు(జనం రిపోర్టర్) సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఎమ్మెల్సీగా ప్రజా ఉద్యమాలే బలంగా సమస్యలపై పోరాటమే ఆయుధంగా పనిచేశానని అవే నన్ను గెలిపిస్తాయని ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల స్థానం నుండి పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు గారు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పెద్దల సభగా చెప్పుకునే శాసనమండలి లో ఐదు స్థానాలు పట్టభద్రులకు మరో అయిదు స్థానాలు టీచర్లకు కేటాయించడం జరిగిందని ఆ స్థానాల ద్వారా మేధావులు చట్టసభలకు రావాలని ప్రజా సమస్యలను నిజాయితీగా మాట్లాడాలన్న ఉద్దేశంతో కేటాయించడం జరిగిందన్నారు. కానీ రాజకీయ పార్టీలు అటువంటి స్థానాల్లో కూడా వారి పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం లక్ష్యాలకు తూట్లు పొడవటమే అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2007 వ సంవత్సరంలో శాసనమండలి ఏర్పాటు అయిన తరువాత పట్టబద్రులు, టీచర్ల స్థానాల నుండి ఏడుగురు అభ్యర్థులు ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య, ప్రొఫెసర్ నాగేశ్వరరావు,నేను మరియు కొంతమందిని గెలవడం జరిగిందని అందరం కలిసి పిడిఎఫ్ గ్రూపుగా ఏర్పాటై ప్రజా సమస్యలపై పోరాటం చేయడం జరిగిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు 14 సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నాను అన్నారు.గత ప్రభుత్వ హయాంలో కూడా అరెస్టు అయినానని తెలిపియున్నారు. అనేక సమస్యలపై చట్టసభల్లో తన వాణి ని వినిపించినట్లు అయన తెలిపియున్నారు. రైతుకు గిట్టుబాటు ధర లేకపోయినా, విద్యార్థులకు స్కాలర్షిప్ అందకపోయినా, ఉద్యోగులకు అన్యాయం జరిగినా మహిళల సమస్యల పైన, త్రాగు మరియు సాగునీటి సమస్యల పైన, ప్రభుత్వాలను ప్రశ్నించే క్రమంలో ముందుంటానని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు తనకు మద్దతుగా నిలబడ్డాయని గెలుపు తథ్యమని తెలిపినారు.పట్టభద్రులందరూ ఈనెల 27వ తారీఖున జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావు పేరు ముందు ఒకటవ గుర్తు వేసి తనకు మద్దతు తెలిపాలనికోరారు.ఈ సమావేశంలో సిఐటియు నాయకులు, ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నారు.

# నిర్మాణంలో ఉన్న వీఆర్వోల ఆఫీస్



పెదకాకాని(జనం రిపోర్టర్ ):పెదకాకాని మండలంలో ఉన్నటువంటి తాసిల్దార్ కార్యాలయం పక్కన నిర్మితమవుతున్న వీఆర్వోల ఆఫీస్ గత మూడు నెలలుగా చెట్టుకింద కార్యకలాపాలు నిర్వహిస్తున్నటువంటి వీఆర్వోలు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నటువంటి ఆఫీసు లేకపోవడం వలన కంటికి కానరాని వీఆర్వోలు వీఆర్వోల కోసం పడి గాపులు కాస్తున్న పెదకాకాని మండలం ప్రజలు ఏ సమయానికి ఏ వీఆర్వో వస్తారో తెలియని పరిస్థితుల్లో అయోమయంలో ఉన్నటువంటి మండలంలో ఉన్నటువంటి చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు మండలానికి 17 మంది విఆర్వోలు ఉన్నప్పటికీ వారికోసం ఎదురు చూడక తప్పడం లేదు ఫోను ద్వారా ఫోను చేస్తే మేము అక్కడ ఉన్నాం ఎక్కడున్నామంటూ సమాధానంతో దాటవేస్తున్న వైనం వీఆర్వోల చుట్టూ వారి ఆఫీసులో చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న ప్రజలు ఏ సమయంలో వస్తారో ఏ సమయంలో ఉంటారో తెలియని వైనం ప్రస్తుతము నిర్మాణ దశలో ఉన్నటువంటి ఆఫీసుని త్వరత్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి ఉండే విధంగా నిర్మాణం వేగవంతం చేయాలని పెదకాకాని నంబూరు వెనిగండ్ల కొప్పురావూరు తక్కలపాడు ఉప్పలపాడు ఇలా ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా వారు ప్రస్తుతం ఎక్కడ ఉండేది ఒక ఫ్లెక్సీ రూపంలో వారు విధుల నిర్వహిస్తున్నటువంటి ప్రాంతమును ఏర్పాటు చేయాలని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు

## ఎన్నికల ప్రచారంలో ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్ రెడ్డి బెదిరించిన కేసు.. విచారణ వాయిదా

**అసెంబ్లీ ఎన్నికల సమయంలో బెదిరించారంటూ నోడల్ అధికారి ఫిర్యాదు**

**పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన కమలాపూర్ పోలీసులు**

**కేసు కొట్టి వేయాలంటూ కౌశిక్ రెడ్డి పిటిషన్**



**హైదరాబాద్, :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించారంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. ఈ కేసును కొట్టివేయాలంటూ కౌశిక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. విచారణ జరిపిన హైకోర్టు తదుపరి విచారణను మార్చి 12వ తేదీకి వాయిదా వేసింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో హుజూరాబాద్‌లో ప్రచారం సందర్భంగా ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్ రెడ్డి బెదిరించాడని కేసు నమోదైంది. కమలాపూర్ నోడల్ అధికారి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రచారంలో ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్ రెడ్డి బెదిరింపులకు పాల్పడ్డారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. నోడల్ అధికారి ఫిర్యాదుతో పలు సెక్షన్ల కింద కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ప్రస్తుతం ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టులో కేసు విచారణలో ఉంది. ఈ కేసును కొట్టి వేయాలంటూ కౌశిక్ రెడ్డి గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిపిన హైకోర్టు, తదుపరి విచారణను వాయిదా వేసింది.

### బండి సంజయ్‌పై నమోదైన కేసును కొట్టివేసిన ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌పై నమోదైన కేసును నాంపల్లి ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు కొట్టివేసింది. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో బండి సంజయ్?పై కేసు నమోదైంది. బీఆర్ఎస్‌ను దండుపాళ్యం బ్యాచ్‌తో పోల్చారంటూ ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ జరిపిన ప్రత్యేక కోర్టు కేసును కొట్టివేసింది.

## టీటీడీ ఉద్యోగ సంఘాలతో బోర్డు సభ్యుల చర్చలు విఫలం



తిరుపతి: టీటీడీ ఉద్యోగుల నిరసన నేపథ్యంలో టీటీడీ ఉద్యోగ సంఘాల నాయకులతో టీటీడీ అడిషనల్ ఈవో, జేఈవో చర్చలు జరిపారు. ఆందోళన విరమించాలని టీటీడీ సభ్యులు కోరారు. పాలక మండలి సభ్యుడు నరేష్‌ను తొలగించే వరకు ఆందోళన విరమించేది లేదని ఉద్యోగులు తేల్చి చెప్పారు. ఉద్యోగిని దూషించినందుకు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని.. టీటీడీ ఉద్యోగులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రేపటి నుంచి 48 గంటలపాటు మౌన నిరసన చేయాలని ఉద్యోగ సంఘాలు నిర్ణయించాయి. టీటీడీ ఉద్యోగ సంఘాలతో బోర్డు సభ్యుల చర్చలు విఫలమయ్యాయి. ప్రభుత్వం స్పందించకుంటే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని టీటీడీ ఉద్యోగ సంఘాల ఐక్య వేదిక హెచ్చరించింది.

## జగన్ వస్తే.. కూటమి సర్కార్‌కు ఎందుకంత కంగారు



తూర్పుగోదావరి: వైఎస్ జగన్ గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లడంతో కూటమి సర్కార్‌కు కంగారు పుట్టిందని.. ప్రభుత్వం నిద్రావస్థలో ఉంటే ప్రతిపక్షం సమస్యను ప్రజలకు చూపించాలి.. వైఎస్ జగన్ అదే పని చేశారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులు, రైతు కూలీలను చంద్రబాబు ప్రభుత్వం మోసగిస్తుందన్నారు. గుంటూరు మిర్చి రైతుల విషయంలో సీఎం బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. "మిర్చి రైతుకు సరైన ధర లభించలేదని.. ఒప్పుకుంటూ గిట్టుబాటు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. మాజీ ముఖ్యమంత్రికి అవసరమైన భద్రతను ప్రభుత్వం ఎందుకు కల్పించలేకపోయింది?. ప్రభుత్వం ఇప్పటి వరకు గిట్టుబాటు ధర నిర్ణయించలేదని మంత్రులు చెప్పడం విడ్డూరం. రైతు నష్టపోతున్నా గిట్టుబాటు ధర ప్రకటించకపోవడం దారుణం. క్వింటాల్ తర్వాత 11 వేల 600 చొప్పున కొనుగోలు చేయాలని ఉద్యానవన శాఖ రిపోర్ట్ ఇచ్చింది. మార్కెట్ ఇంటర్వెన్షన్ లేకుండా రిపోర్టును పక్కన పడేశారు. తీవ్రమైన అసత్య ప్రచారానికి ఒడిగడుతున్నారు" అని వేణు ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఓ చిన్నారి వైఎస్ జగన్‌తో సెల్ఫీ తీయించుకోవటానికి ప్రయత్నిస్తే ఐటీడీపీ దారుణంగా ట్రోల్ చేసింది. విమర్శలు, ప్రతిపక్షాల నోరు నొక్కడం ద్వారా పాలన కొనసాగించాలనుకోవడం కరెక్ట్ కాదు. ప్రతి పక్ష నేత సమస్యలను పరిశీలించడానికి వెళ్ళినా కేసు పెట్టాలని నిర్ణయం తీసుకోవడం దారుణం" అని వేణుగోపాలకృష్ణ ధ్వజమెత్తారు.

## మీ ఇష్టానుసారం ప్రవర్తిస్తామంటే కుదరదు




హైదరాబాద్,: మహానగరంలో విపత్తుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్(హైడ్రా)పై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేసింది. ఇష్టానుసారం కూల్చివేతలు చేపడతారా? అంటూ మండిపడింది. ఈ క్రమంలో తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. హైడ్రా కూల్చివేతల వ్యవహారంపై పై దాఖలైన పిటిషన్‌పై గురువారం విచారణ సందర్భంగా జస్టిస్ కే.లక్ష్మణ్ తీవ్రంగా స్పందించారు. "మీ ఇష్టం వచ్చినట్లు కూల్చివేతలు చేపడతారా? సెలవు దినాల్లో కూల్చివేతలు చట్టవిరుద్ధమని చెప్పినా నిబంధనలు పాటించరా? న్యాయస్థానం ఆదేశాలంటే లెక్కలేకుండా వ్యవహరిస్తే.. అది తెలిసేలా చేస్తాం అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. గత విచారణ సందర్భంగా ఇచ్చిన ఆదేశాలతో హై కోర్టుకు హాజరైన హైడ్రా ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్ పైనా ధర్మాసనం మండిపడింది. పోలీస్ శాఖను నుంచి డిప్యూటేషన్‌పై వచ్చినంత మాత్రాన అక్కడ వ్యవహరించినట్లు ఇక్కడ ఉంటామంటే కుదరదు అని మందలించారు. మరోసారి ఇలాగే జరిగితే మీపై చర్యలకు డీజీపీకి ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆక్రమణల స్వాధీనానికి, అక్రమ భవనాల కూల్చివేతకు మేం వ్యతిరేకం కాదన్న జస్టిస్ కే లక్ష్మణ్.. ఏది చేసిన చట్టపరంగా ఉండాలని సూచించారు. అలాగని ఇష్టం వచ్చినట్లు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అనంతరం విచారణను వాయిదా వేశారు.

# ప్రజానుకూల పద్దు కావాలి...




'షెడ్డులో సగం.. గుడిలో సగం' ఆదిలాబాద్ జిల్లా దుబ్బగూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దుస్థితిని వివరిస్తూ పత్రికల్లో తాజాగా వచ్చిన కథనానికి శీర్షిక ఇది. 'ప్రసవానికి డోలీలోనే' భద్రాచలం మారుమూల అటవీ ప్రాంతంలో గర్భిణీలు, బాలింతల పరిస్థితిపై వచ్చిన మరో కథనమిది. అత్యంత కీలకమైన విద్యా, వైద్య రంగాలపై పాలకుల నిర్లక్ష్యానికి ఇవి ప్రబల తార్కాణాలు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకూ ప్రభుత్వాలు ఈ రెండు రంగాలకు ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయిస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్నా వాటి విడుదల, తద్వారా పథకాల అమల్లో మాత్రం చిత్తశుద్ధిని ప్రదర్శించలేకపోతున్నాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా పరిస్థితిలో మార్పు రాకపోవటం శోచనీయం. గత బీఆర్ఎస్, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు సైతం 'చేసింది గోరంత-చెప్పుకునేది కొండంత' అనే విధంగానే వ్యవహరిస్తున్నాయి తప్పితే ఆచరణలో చిత్తశుద్ధిని ప్రదర్శించటం లేదు. గత దశాబ్ద కాలంగా వైద్య విద్య, ఫుడ్ సేఫ్టీ, మాదక ద్రవ్యాల విభాగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయంటూ ఇటీవల నిర్వహించిన బడ్జెట్ ప్రతిపాదిత సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వాపోయారు.. కానీ గత ఏడాది కాలంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కారు, ఆయా రంగాలను ఎందుకు ప్రక్షాళన చేయలేదు, వాటికి చాలినన్ని నిధులు ఎందుకు కేటాయించలేదన్నది ప్రశ్నార్థకం. మరోవైపు రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన దళితులు, గిరిజనుల కోసం ఉద్దేశించిన ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక నిధుల విషయంలోనూ పాలకులు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుండటం ఆందోళనకరం. బీఆర్ఎస్ హయాంలో సంబంధింత నిధుల వ్యయం ఎప్పుడూ 70 శాతాన్ని దాటలేదంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మిగతా ముప్పై శాతం నిధులను కేసీఆర్ సర్కారు ఇతర పనులకు వినియోగించిందన్న విమర్శలకు అప్పటి ప్రభుత్వం ఇప్పటిదాకా జవాబివ్వకపోవటం గమనార్హం. 2023 డిసెంబరులో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కారు సైతం అదే బాటలో నడిచి, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేసింది. 2023-24లో ప్రతిపాదించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో పేర్కొన్న నిధుల్లో 77శాతాన్ని ఖర్చు చేసి, మిగతా 23 శాతాన్ని వదిలేసింది. 2024-25 బడ్జెట్‌లో ఇప్పటి వరకూ 48 శాతం నిధులను ఖర్చు చేశారు. అయితే ప్రస్తుత పద్దుకు మార్చి ఆఖరు వరకూ గడువుంది కాబట్టి, అప్పటి వరకూ ఎంత వ్యయం చేశారనే లెక్కలు తేలాల్సి ఉంది. పరిస్థితి ఈ విధంగా ఉండగా మరికొద్ది రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి తన బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతోంది. ఈ నేపథ్యంలో ప్రజా ప్రాధాన్యతల గురించి సర్కారు ఆలోచించి, తదనుగుణంగా ముందుకెళ్లాలి. రాష్ట్రంలో కేజీ నుంచి పీజీ వరకూ విద్యారంగంలో అన్ని స్థాయిల్లోనూ సమూల మార్పులు తెస్తా మంటున్న రేవంత్ సర్కారు అందుకోసం అవసరమైన నిధులను కేటాయించాలి. తెలంగాణలోని విశ్వవిద్యాలయాల అభివృద్ధికి రూ.ఐదు వేల కోట్లు కేటాయించాలంటూ సీపీఐ(ఎం) ఇటీవల విజ్ఞప్తి చేసిన సంగతి విదితమే. ఆ కోవలోనే ఇతర రంగాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అవసరమైన బడ్జెట్‌ను ప్రతిపాదించాలి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు వీలుగా బడ్జెట్ కూర్పు ఉండాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, వాటిని చెల్లించేందుకు తిప్పల గురించి ఇప్పటిదాకా చెబుతూ వచ్చిన కాంగ్రెస్ సర్కారు ఇక ఇప్పుడు తప్పించుకోవటానికి వీల్లేదు. అధికారంలోకి వచ్చిన కొత్తలో 'ప్రభుత్వ ఉద్యోగులం దరికీ ఒకటో తారీఖునే జీతాలు' అంటూ ముఖ్యమంత్రి, మంత్రులు ఆర్భాటంగా ప్రకటించినప్పటికీ అది మూన్నాళ్ల ముచ్చటగానే మారింది. ప్రభుత్వఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, సిబ్బందికి రావాల్సిన గ్రాట్యూటీ, ఇతర బెనిఫిట్లు, చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు చెల్లించాల్సిన ఈఎల్స్ డబ్బులు తదితరాలు రూ.వందల కోట్ల మేర పేరుకు పోవటంతో ఆర్థికశాఖ ఉన్నతాధికారులకు ఏం చేయాలో తెలియని దుస్థితి. వాటి కోసం నెలలు, ఏండ్లు ఎదురు చూసిన బాధితులు సహనం కోల్పోతున్న పరిస్థితి. ఇలాంటి సమస్యలన్నింటికీ ఏకైక పరిష్కారం బడ్జెట్. అది ప్రజానుకూలంగా ఉంటే ప్రభుత్వం సేఫ్. లేదంటే మళ్లీ ధర్నాచౌక్ దద్దరిల్లటం ఖాయం.

# గ్లోబల్ వాణిజ్యానికి చావుదెబ్బ



అమెరికా ఎగుమతులపై ఇతర దేశాలు విధించే దిగుమతి సుంకాలకు సమాన స్థాయిలో విధించేందుకు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థపై మరోసారి గట్టి దాడి చేస్తోంది. ఇది న్యాయమైన చర్యగా ప్రచారం జరుగుతున్నప్పటికీ సరఫరా గొలుసులను భ్రష్టు పట్టించి వాణిజ్య యుద్ధాలను ప్రోత్సాహిస్తుంది. ప్రత్యేకంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు భారం కలిగించే ప్రమాదం దీనిలో ఉంది. సంరక్షణ వాణిజ్య విధానాలు ట్రంప్ ఆర్థిక మోడల్‌కు ప్రాథమిక లక్షణంగా ఉండగా, పరస్పర టారిఫ్‌ల రూపంలో తీసుకున్న ఈ నిర్ణయం అమెరికా ఆర్థిక జాతీయవాద వైఖరిని మరింతగా వ్యక్తపరుస్తోంది. దీని ప్రభావం వల్ల గ్లోబల్ వాణిజ్య సహకారాన్ని దెబ్బతీసి, అంతర్జాతీయ వాణిజ్యంలో కల్లోలం రేపనుంది. పరస్పర టారిఫ్‌లు అంటే ఒక దేశం అమెరికా ఉత్పత్తులపై ఎంత శాతం సుంకాన్ని విధిస్తే, అమెరికా కూడా ఆ దేశపు ఉత్పత్తులపై అదే స్థాయిలో టారిఫ్‌లను విధిస్తుంది. ఈ విధానం వాణిజ్యంలో సమానత్వాన్ని తీసుకురావాలని భావిస్తున్నప్పటికీ అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థ దీని కంటే ఎంతో క్లిష్టమైనది. దేశాల టారిఫ్ నిర్మాణాలు చరిత్ర, ఆర్థిక పరిస్థితులు, వ్యూహాత్మక ప్రయోజనాల ఆధారంగా రూపొందించబడతాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు, తమ పరిశ్రమలను రక్షించుకోవడానికి అధిక టారిఫ్‌లను అమలు చేస్తాయి. అలా కాకుండా సమాన టారిఫ్ విధానం తప్పనిసరి చేస్తే ఈ దేశాల అభివృద్ధికి అంతరాయం కలిగించే ప్రమాదం ఉంది. ఈ టారిఫ్‌లు ఎలా లెక్కించబడతాయనేది మరొక ముఖ్యమైన అంశం. అమెరికా వాణిజ్య ప్రతినిధుల కార్యాలయం ఇతర దేశాలు అమెరికా ఉత్పత్తులపై విధించే సగటు సుంకాలను విశ్లేషించి, ఆ మేరకు అమెరికా టారిఫ్‌లను నిర్ణయించవచ్చు. అయితే, వాణిజ్యంలో కొన్ని రంగాలు అధిక పరిరక్షణకు గురవుతాయి. మరికొన్ని రంగాలు తక్కువ సుంకాలతో పనిచేస్తాయి. అందువల్ల పరస్పర టారిఫ్ విధానం మార్కెట్‌ను అస్థిరపరచవచ్చు. ఉదాహరణకు, భారత వ్యవసాయ రంగం అధిక దిగుమతి సుంకాలతో వ్యవసాయదారులను రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ప్రభుత్వ రాయితీలతో ఉత్పత్తి చేయబడి తక్కువ ధరలకు లభిస్తాయి. అటువంటి పరిస్థితిలో పరస్పర టారిఫ్‌లు అమలు చేయడం భారతీయ రైతాంగాన్ని తీవ్రమైన ఇబ్బందులకు గురిచేయవచ్చు. మరోవైపు, అమెరికా టెక్నాలజీ, ఔషధ రంగాలకు ఎక్కువ సుంకాలు లేవు కాబట్టి, పరస్పర విధానం మితిమీరిన ప్రతిస్పందనగా మారే అవకాశం ఉంది. ట్రంప్‌కు పరస్పర టారిఫ్‌లు ఎందుకు అవసరమయ్యాయి? ఆయన ఎప్పటినుంచో వాణిజ్య లోటును అన్యాయ విధానంగా అభివర్ణిస్తూ వస్తున్నారు. చైనా, భారతదేశం లాంటి దేశాలు అమెరికా ఉత్పత్తులపై అధిక సుంకాలను విధిస్తుండగా, అమెరికా తమ మార్కెట్లను వీరికి అందుబాటులో ఉంచుతోందని అతని వాదన. కానీ వాణిజ్య లోటు అనేది తప్పనిసరిగా చెడు సూచిక కాదని ప్రపంచ ఆర్థికవేత్తలు ఎప్పటినుంచో చెబుతున్నారు. ఇది వినియోగదారుల ఎంపికలు, ఉత్పత్తి సామర్థ్యం, కరెన్సీ మార్పిడి రేట్లు, పెట్టుబడి ప్రవాహాలు వంటి అంశాలను ప్రతిబింబించే అంశం. అమెరికా అనేక దశాబ్దాలుగా వాణిజ్యలోటుతో ఉన్నప్పటికీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అత్యంత బలమైన దేశంగా కొనసాగుతోంది. కానీ ట్రంప్, వాణిజ్య లోటును ప్రమాదంగా చిత్రీకరించి, తక్కువ ధరలకు దిగుమతులను అందిపుచ్చుకునే అమెరికా వినియోగదారుల ప్రయోజనాలను పూర్తిగా మరిచిపోతున్నాడు. పరస్పర టారిఫ్‌ల ప్రభావం భారతదేశంపై తీవ్రమైనదిగా ఉండే అవకాశం ఉంది. వాణిజ్యపరంగా భారతదేశం కొన్ని రంగాల్లో ముఖ్యంగా వస్త్ర, వాహన, వ్యవసాయ రంగాల్లో అధిక టారిఫ్‌లను అమలు చేస్తుంది. అమెరికా ఈ రంగాలపై ప్రతిస్పందనగా అధిక సుంకాలను విధిస్తే, భారతీయ ఉత్పత్తుల అమెరికా ఎగుమతులు తీవ్రంగా ప్రభావితమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే ట్రంప్ విధించిన ఉక్కు, అల్యూమినియం టారిఫ్‌లు భారతీయ కంపెనీలపై ప్రభావం చూపాయి. ఇక మరోసారి పరస్పర టారిఫ్‌లు అమలైతే, భారతీయ ఔషధ, ఐటి రంగాలు కూడా దెబ్బతినే అవకాశముంది. అమెరికాలో భారతీయ ఉత్పత్తుల ఖర్చు పెరిగితే, ఎగుమతులు తగ్గి వేలాది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, వాణిజ్య సంబంధాలు బలహీనపడితే, భారతదేశం కొత్త మార్కెట్ల కోసం వెతకాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు. గ్లోబల్ వాణిజ్య వ్యవస్థను చూస్తే ట్రంప్ తీసుకున్న నిర్ణయం మరింత సంక్షోభాన్ని తీసుకురావచ్చు. ప్రపంచ వాణిజ్య సంస్థ (వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్) వాణిజ్య వివాదాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన వ్యవస్థ. కానీ, ట్రంప్ విధానం మిగతా దేశాలను కూడా పరస్పర టారిఫ్‌ల వైపు నడిపిస్తే, అంతర్జాతీయ మార్కెట్లలో అస్థిరత పెరుగుతుంది. చైనా, యూరోపియన్ యూనియన్ లాంటి దేశాలు ఇప్పటికే ట్రంప్ వాణిజ్య విధానాలకు ప్రతిస్పందించిన అనుభవం ఉంది. ఈసారి కూడా అదే జరిగితే, వాణిజ్య యుద్ధం మరింత ముదిరే అవకాశం ఉంది. దీని ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైనదిగా ఉండే అవకాశం ఉంది. ఈ పరిణామం అమెరికా గ్లోబల్ వాణిజ్య నాయకత్వాన్ని నెమ్మదిగా కోల్పోయేలా చేస్తోంది. పరస్పర టారిఫ్‌లు అమెరికా వాణిజ్యాన్ని సరళతరం చేస్తాయని ట్రంప్ భావించినప్పటికీ దీని వల్ల ఏర్పడే అంతర్జాతీయ ప్రభావాన్ని పూర్తిగా విస్మరించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇది తీవ్రమైన ఆర్థిక దెబ్బతీసే ప్రమాదం ఉంది. భారత్ లాంటి దేశాలకు, ఈ సంరక్షణ వాణిజ్య విధానాల నడుమ, అమెరికాతో వాణిజ్య సంబంధాలను నిర్వహించడం సవాలుగా మారనుంది. అమెరికా ఇలాంటి రక్షణాత్మక విధానాలను కొనసాగిస్తే దీని ప్రభావం గ్లోబల్ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేయగలదు, చివరికి ఎవరూ దీని నుంచి లాభపడే అవకాశం ఉండదు.

# మరో మహమ్మారి వ్యాధి... తస్మాత్ జాగ్రత్త




గులియన్ బారీ సింగ్రోమ్ (జిబిఎస్) లక్షమందిలో ఒకరిద్దరికి మాత్రమే సోకే ఒక వ్యాధి పేరు ఇది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, జార?ండ్, హర్యానాతోపాటు, దక్షిణాది రాష్ట్రాలను ఈ మహమ్మారి వణికిస్తోంది. పాలనా యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తోంది. అంటువ్యాధి కానప్పటికీ, అరుదుగా సోకే వ్యాధే అయినప్పటికీ ఇది సోకితే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉండటంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమై, వ్యాధి నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నాయి. కలుషితమైన నీరు, ఆహారం కారణంగా సోకే జిబిఎస్ సాధారణంగా పెద్దవారిపై మాత్రమే ప్రభావం చూపిస్తుంది. అయితే ఇటీవల బయటపడిన కొన్ని కేసులలో పిల్లలకూ ఈ వ్యాధి సోకినట్లు నిర్ధారణ కావడమే ఇప్పుడు కలవరం కలిగించే అంశం. ఢిల్లీలో వంద కేసులు వెలుగు చూడగా, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే 60 మంది ఈ వ్యాధి బారినపడ్డారు. ఒకే రోజు 11 కేసులు వెలుగు చూడటం వెన్నులో వణుకు పుట్టిస్తోంది. యాభై మంది జిబిఎస్ బారినపడ్డారనీ, వీరిలో ఇద్దరు మృతి చెందారని స్వయంగా ఆ రాష్ట్ర వైద్య ఆరోగ్యమంత్రి ప్రకటించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తాజాగా తెలంగాణలోనూ జిబిఎస్ కాలు మోపినట్లు నిర్ధారణ అయింది. సిద్దిపేట జిల్లాకు చెందిన ఒక మహిళ జిబిఎస్ బారినపడి కన్నుమూయడంతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఉదర సంబంధిత వ్యాధులకు కారణమయ్యే కాంపైలోబాక్టర్ జెజునీ అనే బ్యాక్టీరియాయే గులియన్ బారీ సింగ్రో మ్‌కూ కారణమవుతోంది. వైద్య పరిభాషలో ఇది ఒక ఆటో ఇమ్యూన్ వ్యాధి. కలుషిత నీరు, ఆహారంతో ఉదరంలోకి వ్యాధికారక బ్యాక్టీరియా ప్రవేశించి, తన ప్రతాపాన్ని చూపిస్తుంది. విరేచనాలు, కడుపు నొప్పి, నీరసంతో మొదలై, రోగ నిరోధక వ్యవస్థను దెబ్బతీయడం ఈ వ్యాధి ప్రత్యేకత. శరీరంలో ఉండే యాంటీబాడీలు సొంత కణజాలాలపైనే దాడి చేసి, నిర్వీర్యం చేస్తాయి. ఫలితంగా నాడీ వ్యవస్థ పనిచేయక, కండరాలు చచ్చుబడతాయి. సకాలంలో గుర్తించి చికిత్స పొందితే బతికి బయటపడే అవకాశం ఉన్నా, ఆలస్యం జరిగితే రోగిని వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. బ్యాక్టీరియా, వైరల్ ఇన్ ఫెక్షన్ల కారణంగా రోగనిరోధక శక్తి క్షీణించినవారికి జిబిఎస్ త్వరగా సోకుతుందన్న వైద్యుల హెచ్చరికలు నిర్లక్ష్యం చేయడానికి వీలులేదు. గులియన్ బారీ సింగ్రోమ్ ప్రబలడానికి కుంభమేళా కూడా ఒక కారణం కావచ్చునని ఆయా రాష్ట్రప్రభుత్వాలు అనుమానిస్తున్నాయి. కోట్లాది మంది భక్తులు తరలివచ్చి స్నానాలు ఆచరిస్తూ ఉండటంతో నదీ జలాలు కలుషితమై జిబిఎస్ సోకుతోందన్న వైద్యనిపుణుల మాటలను కొట్టిపారేయలేం. మహారాష్ట్ర సరిహద్దుల్లో కర్ణాటకకు చెందిన రెండు గ్రామాల ప్రజలు ఈ వ్యాధికి గురికావడంతో ఆరా తీయగా ఇటీవల తీర్థయాత్రలకు వెళ్లివచ్చిన కొందరు గ్రామస్థులు జిబిఎస్ బారిన పడినట్లు తేలింది. కాబట్టి ప్రయాగ్‌రాజ్ సహా, గంగానదీ తీర ప్రాంతాల్లో జలశుద్ధికి చర్యలు తీసుకోవడం తక్షణావసరం. పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులకు గులియన్ బారీ సింగ్రోమ్ వ్యాధి గురించి, వ్యాధి లక్షణాల గురించి అవగాహన కలిగించడం మరీ ముఖ్యం. లేనిపక్షంలో విరేచనాలు, నీరసమే కదాని సొంత వైద్యం చేసుకుని ప్రాణాల మీదకు తెచ్చుకునే ప్రమాదం ఉంటుంది. తీర్థయాత్రలకు వెళ్లి స్వస్థలాలకు చేరుకున్నవారు తమలో ఈ వ్యాధి లక్షణాలు గమనిస్తే, తక్షణమే వైద్యులను సంప్రదించడం మేలు. జిబిఎస్‌కు చికిత్స ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడం గమనార్హం. ఈ వ్యాధికి వినియోగించే ఇమ్యునో గ్లోబ్యులిన్ ఇంజెక్షన్ల ఖరీదు 30 వేల రూపాయల పైమాటే. పైగా ఈ ఇంజెక్షన్లను రోజుకు మూడు చొప్పున ఇవ్వవలసి ఉంటుంది. పేద ప్రజానీకం ఇంతటి ఖర్చును భరించే పరిస్థితి ఉండదు కాబట్టి ప్రభుత్వాలు ముందుకు వచ్చి, ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు, ఇంజెక్షన్లు నిల్వ ఉండేలా చూడాలి. మొక్కై వంగనిది మానై వంగదంటారు. ఇప్పుడిప్పుడే దేశమంతటా వ్యాపిస్తూ, తన ప్రతాపాన్ని చూపిస్తున్న ఈ మహమ్మారి వ్యాధి కోరలు పెరికివేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కతాటిపైకి వచ్చి, యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోకపోతే, కరోనా మాదిరిగా ఇది కూడా ప్రజల ప్రాణాలను పెద్ద సంఖ్యలో కబళించే ప్రమాదం ఉంటుంది. తస్మాత్ జాగ్రత్త!

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com